ఓం

శ్రీః

# దాశరథిశతకమ్

(లఘుటీకతో)

**తెలుగు మూలము : కంచెర్ల గోపన్న (భద్రాచల రామదాసు)**

మూడు శతాబ్దులకు పైబడి తెలుగు ప్రజల

నాలుకల పైన ఆడుతున్న ప్రఖ్యాతమైన తెలుగు శతకానికి

**మా అమ్మ జోగాంబగారి స్మృతి చిహ్నముగా**

**చేసిన సంస్కృతానువాదము.**

సంస్కృత సాహిత్యాభిమానులైన ఆంధ్రులకు కానుక .

**అనువాదకుడు**

**బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్**

ఆంధ్ర బ్యాంక్ విశ్రాంతాధికారి

పటేల్ నగర్ , బాపట్ల, గుంటూరు జిల్లా

ఆంధ్ర ప్రదేశ్ - 522101

చరవాణి : 94402 60163

**శా.శ. 1937, మన్మథ జ్యేష్ఠ శుక్ల సప్తమి. 25. 05. 2015.**

**సంస్కృతసంప్రదాయప్రయోగాలకు టీకలో కేవలం భావమే వ్రాసాను.**

ఓం

శ్రీః

# దాశరథిశతకమ్

( లఘుటీకయా సహ )

**తెలుగు మూలమ్ : కంచెర్ల గోపన్న (భద్రాచల రామదాసః )**

త్రిశతాబ్దపూర్వతః ఆంధ్రప్రజారసనాసు వర్తమానస్య ప్రఖ్యాతస్య

తెలుగుపద్యశతకస్య సంస్కృతానువాదః.

**అస్మాకం మాతృదేవ్యాః జోగాంబాయాః స్మృత్యర్థ మితి**

**సమర్పితో ఽయం గ్రంథః.**

**సంస్కృత సాహిత్యాభిమానినాం ఆంధ్రాణాం ఉపాయనమ్.**

**శా.శ. 1937. మన్మథ జ్యేష్ఠ శుక్ల సప్తమీ - 25. 05. 2015.**

**అనువాదకః**

**బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాదః**

ఆంధ్రరైపేర విశ్రాంతాధికారీ

పటేల్ నగరమ్ ,భావపురీ (బాపట్ల),గర్తపుర (గుంటూరు)మణ్డలమ్

ఆంధ్ర ప్రదేశః - 522101

చరవాణీసంఖ్యా : 94402 60163

సంస్కృతసంప్రదాయప్రయోగాణాం టీకాయాం భావమాత్రం లిఖితమ్.

# విషయసూచికా


| సంఖ్య | విషయము | పుట |
|---|---|---|
| 1 | విషయసూచికా | 5 |
| 2 | విజ్ఞాపనమ్ | 7 |
| 3 | విన్నపము | 9 |
| 4 | దాశరథిశతకమ్ | 11 |
| 5 | ఉపసంహారః | 105 |

## విజ్ఞాపనమ్.

2014 తమే వర్షే, నవంబర్ మాసే (జయనామ్ని వర్షే కార్తికే మాసే ) అస్మాకం మాతా శ్రీమతీ జోగాంబా దివంగతా అసీత్. అనుపదమేవ మాసా దుపరి, అహం ఆంధ్రరైపీఠే మమ పదం పర్యత్యజమ్.

అస్మన్మాతృస్మృత్యర్థం కిమపి కావ్యం రచయామీతి కృతసంకల్పోఽహం, కించిద్వినూత్నం భవత్వితి భావయిత్వా , ద్వే తెలుగుపద్యశతకకావ్యే సంస్కృత భాషాయాం అన్వవదమ్.తయో రాద్యం ధూర్జటికవేః శ్రీకాళహస్తీశ్వరశతకమ్,అపర మిదం, గోపకవేః దాశరథిశతకమ్. ద్వే అపి శతకకావ్యే ఆంధ్రదేశే సుప్రసిద్ధే ఏవ.

సర్వమిదం మమ మనస్తుష్టయ ఏవ. అహం తు సుష్ఠు జానామి, మమ చ కవి శబ్దస్య చ హస్తిమశకాంతర మస్తీతి. ఉపర్యుక్తాభ్యాం ద్వాభ్యాం సహ మమ రచనాన్యన్యాని చ మమ జగ్ద్వేదికాయాం న్యక్షిపమ్.

www.vyshnavikrishnamemorial.in ఇత్యత్ర పశ్యత.

అనువాదే మూలకావ్యే ప్రస్ఫుటం ఆంధ్రభాషాసహజసౌందర్యం ఉత్సాహానుగుణశక్తిరహితస్య మమ అనువాదే న తావత్ ప్రదర్శిత మస్తు నామ. కావ్యాదౌ వర్తమానేషు సంబోధనశబ్దమయపద్యేషు స్థితాః అంత్యానుప్రాసాః యథా మూలం సమగ్రా న అనూదితాః ఇతి భావయే. శబ్దస్వరూపం చ నిర్దిష్టవృత్త నిర్బన్ధ శ్చ తస్య హేతూ ఇతి క్షమ్యతామ్. దశావతార్యా మపి కేచిత్ శ్లోకా శ్చ, అంత్యః శ్లోక శ్చ న సమ్యగ్ ఇతి మే మతిః.

మూలకావ్యే కానిచిత్ పంచపాదపద్యాని సంతి. తాన్యప్యహం అనువాదే తు చతుష్పాదాన్యేవాకరవమ్.మూలానువాదతులనార్థినాం కృతే, సర్వస్య శ్లోకస్య అనుపదం, తెలుగు మూలపద్యమపి లిఖితమ్.

మార్కండేయప్రసాద్, భావపుర్యామ్ (బాపట్ల.)
మన్మథ జ్యేష్ఠ శుక్ల సప్తమ్యామ్. 25. 05. 2015.

## విన్నపము

2014 నవంబర్ నెలలో మా తల్లి శ్రీమతి జోగమ్మగారు మరణించారు. ఆ తరువాత నెలలో నేను ఆంధ్రా బ్యాంక్ లో ఉద్యోగంనుండి విరమించుకొన్నాను. మా తల్లిగారి స్మృతిగా ఏదైనా కావ్యం వ్రాయాలి అని అనుకొని, కొంత వినూత్నంగా ఉంటుందని రెండు తెలుగు శతకాలను సంస్కృతంలోనికి అనువదించాను. వాటిలో మొదటిది శ్రీకాళహస్తీశ్వర శతకం, రెండవది ఈ దాశరథి శతకం. రెండూ తెలుగులో సుప్రసిద్ధాలే. ఇదంతా నా మనస్సంతృప్తి కోసమే కాని, కవి శబ్దానికీ నాకూ హస్తిమశకాం తర మని నాకు తెలుసు. పైన చెప్పిన వాటితోపాటు నా మిగిలిన పుస్తకాలను కూడ ఈ వెబ్ సైట్ లో చూడ వచ్చు.www.vyshnavikrishnamemorial.in

ఉబలాటానికి తగ్గ శక్తి లేని నా అనువాదం, మూలంలో ఉన్న చక్కని తెలుగు పలుకుబడులకు దీటుగా ఉండకపోవచ్చు. తొలి పద్యాలలోని సంబోధనలలో ఉన్న అంత్యానుప్రాసలు అన్నీ మూలానుసారంగా రాలేదు. దానికి శబ్దస్వరూపం, వృత్త నిర్బంధమూ కారణాలుగా క్షంతవ్యుణ్ణి. దశావ తారాలలో కొన్ని శ్లోకాలూ, చివరి శ్లోకమూ, సరిగా రాలేదని నాకనిపిస్తుంది.

మూలంలోని పంచపాదులను కూడ నాలుగుపాదాల పద్యాలగానే అనువదించాను.మూలానువాదాలను పరిశీలించి చూచుకొనే వాళ్ళ వీలుకోసం, ప్రతి అనువాదశ్లోకం తరువాత తెలుగు మూలపద్యాన్ని ఇచ్చాను.

మార్కండేయప్రసాద్, బాపట్ల.

మన్మథ జ్యేష్ఠ శుక్ల సప్తమి. 25. 05. 2015.

## * దాశరథి శతకమ్ *

1. శ్రీరఘురామ! రూపజితకామ! శమాదిగుణాభిరామ! లో-
కాఘపయోధి తారణ! సమస్తజగన్నుతశౌర్యభూషణ!
ఘోరకబంధ దైత్యహర! కంఠలల త్తులసీలలంతికా-
భాసుర! పాహి! భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!

మూలము :

శ్రీరఘురామ! చారుతులసీదళదామ! శమక్షమాదిశృం
గారగుణాభిరామ! త్రిజగన్నుతశౌర్యరమాలలామ! దు
ర్వారకబంధరాక్షసవిరామ! జగజ్జనకల్మషార్ణవో
త్తారకనామ! భద్రగిరిదాశరథీ! కరుణాపయోనిధీ!)

టీక:

కరుణా-పయోనిధే! భద్రగిరి-దాశరథే! = దయకు (*దయ విషయంలో*) సముద్రం అంతటివాడా! భద్రాచలం రామా!

(*ఈ మకుటానికి అర్థం అన్ని శ్లోకాల లోనూ ఇలాగే.* సాధారణంగా మకుటానికి అర్థాన్ని శ్లోకతాత్పర్యానికి మొదటిలో చేరుస్తుంటారు.)

శ్రీ-రఘురామ = రఘువంశపు రామా!

రూప-జిత-కామ = రూపంలో మన్మథుణ్ణి మించినవాడా!

లోక-అఘ-పయోధి-తారణ = లోకులపాపమనే సముద్రాన్ని దాటించేవాడా!

సమస్త-జగత్-నుత-శౌర్య-భూషణ = లోకాలన్ని పొగిడే పరాక్రమం కలవాడా!

ఘోర-కబంధ-దైత్య-హర! = కబంధుడనే ఘోరరాక్షసుణ్ణి చంపినవాడా!

కణ్ఠ-లలత్-తులసీ-లలంతికా-భాసుర = మెడలో ప్రేలాడే తులసీమాలతో అందమైనవాడా!

పాహి = కాపాడు.

2. రామ ! బలాభిరామ! జితభార్గవరామ! సవారి వారిద-
శ్యామ! పరాంగనావిముఖ కామ! కకుత్స్థకులాబ్ధిసోమ! మాం
దైవతనాథకంటక నిశాటకులాధిప బాహువిక్రమ-
వ్యాప్తి విరామ! దీనమవ! దాశరథే! కరుణాపయోనిధే!

మూకము :

రామ, విశాలవిక్రమ,పరాజితభార్గవరామ, సద్గుణ
స్తోమ, పరాంగనావిముఖసువ్రతకామ, వినీలనీరద
శ్యామ, కకుత్స్థవంశకలశంబుధిసోమ, సురారిదోర్బలో
ద్దామవిరామ, భద్రగిరిదాశరథీ, కరుణాపయోనిధీ!

టీక :

బల-అభిరామ!= బలంతో అలరారేవాడా!

జిత-భార్గవరామ = పరశురాముణ్ణి గెలిచినవాడా!

స-వారి-వారిద-శ్యామ = నీటిమేఘం లాగ నల్లనివాడా!

పర-అంగనా-విముఖ-కామ = పరస్త్రీల పట్ల కామం ప్రసరించనివాడా!

కకుత్స్థ-కుల-అబ్ధి-సోమ=కకుత్స్థవంశమనే సముద్రానికి చంద్రుడిలాంటివాడా!

దైవత-నాథ-కణ్టక-నిశాట-కుల-అధిప-బాహు-విక్రమ-వ్యాప్తి-విరామ = ఇంద్రుడికి కంటకమైన రావణుడి శౌర్యాన్ని అరికట్టినవాడా!

రామ, దీనం,మాం, అవ = రామా! దీనుణ్ణైన నన్ను కాపాడు.

3. సత్యవచోవిభూష! చరణాశ్రితపోష! దయామరుత్సరి-
ద్ధౌత సమస్త దోష! కృతభూసుర తాపసదేవ తోష! మాం
నాకధునీమరంద పదకంజవిశేష! మణిప్రభాసము-

ద్భాసితభూష! భక్తమవ! దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

అగణితసత్యభాష, శరణాగతపోష, దయాలసజ్జురీ

విగతసమస్తదోష, పృథివీసురతోష, త్రిలోకపూతకృ

ద్గగనధునీమరందపకంజవిశేష, మణిప్రభాధగ

ద్ధగితవిభూష, భద్రగిరిదాశరథీ! కరుణాపయోనిధీ!

టీక :

సత్య-వచః-విభూష = సత్యవాక్కు అలంకారంగా ఉన్నవాడా!

చరణ-ఆశ్రిత-పోష = నీ పాదాలను చేరినవాళ్ళను భరించేవాడా!

దయా-మరుత్-సరిత్-ధౌత-సమస్త-దోష = నీ దయ అనే ఆకాశగంగతో అన్ని పాపాలనూ కడిగివేసేవాడా!

కృత-భూ-సుర-తాపస-దేవ-తోష = బ్రాహ్మణులకూ,మునులకూ,దేవతలకూ సంతోషాన్ని కలిగించేవాడా!

నాక-ధునీ-మరంద-పద-కంజ-విశేష = నీ పాదం అనే ఒకానొక పద్మం నుండి ఆకాశగంగ అనే మకరందాన్ని ఇచ్చేవాడా!

మణి-ప్రభా-సముద్భాసిత-భూష = రత్నాల కాంతులతో విలసిల్లే అలంకారాలు ఉన్నవాడా!

భక్తం, మాం, అవ = భక్తుణ్ణైన నన్ను కాపాడు.

4. సజ్జనసంగ! వైరిమదభంగ! విరాజతురంగ! దుర్భర-
క్లేశతమః పతంగ! రుచిరాంగ! సురారిపయోజనాగ! మాం,
నిత్యదయాంతరంగ! జితభూతనయాహృదయాబ్జభృంగ ! ని-
స్సంగ జనప్రియా,ఉఉర్తమవ! దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

రంగదరాతిభంగ, ఖగరాజతురంగ, విపత్పరంపరో

త్తుంగతమఃపతంగ, పరితోషితరంగ, దయాంతరంగ, స

త్సంగ, ధరాత్మజాహృదయసారసభృంగ, నిశాచరాబ్జమా

తంగ, శుభాంగ, భద్రగిరిదాశరథీ! కరుణాపయోనిధీ!

**టీక:**

సజ్జన-సంగ = సత్పురుషులతో కలిసేవాడా!

వైరి-మద-భంగ = శత్రువుల గర్వాన్ని పోగొట్టేవాడా!

వి-రాజ-తురంగ = గరుత్మంతుడు వాహనంగా ఉన్నవాడా!

దుర్భర-క్లేశ-తమః-పతంగ= సైచరాని చీకాకులనే చీకట్లకు సూర్యుడివంటి వాడా!

రుచిర-అంగ = అందమైన శరీరం కలవాడా!

సుర-అరి-పయోజ-నాగ = రాక్షసులనే తామరల పాలిటి ఏనుగులాంటి వాడా!

నిత్య-దయా-అంతరంగ = ఎప్పుడూ దయగల మనసు ఉన్నవాడా!

జిత-భూ-తనయా-హృదయ-అబ్జ-భృంగ = గెలుచుకొన్న సీతయొక్క మనస్సు అనే తామరకు తుమ్మెదలాంటి వాడా!

నిః-సంగ-జన-ప్రియ = విరక్తులకు ఇష్టమైనవాడా!

ఆర్తం, మాం, అవ = బాధతో ఉన్న నన్ను కాపాడు.

**5. శ్రీప్రద! భక్తినమ్ర సనకాది సమర్చిత పాద! సర్వ ది-**

**గ్వ్యాప్త యశోవిశాల! భువనావళిపాలనకేళి లోల ! మాం**

**రాజకులాబ్ధిరాజ! భయదుఃఖలతాశితఖడ్గ! నృత్యసం**

**గీతవినోద! దాసమవ ,దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

శ్రీద, సనందనాదిమునిసేవితపాద, దిగంతకీర్తిసం

పాద, సమస్తభూతపరిపాలవినోద, విషాదవల్లికా

చ్ఛేద, ధరాధినాథకులసింధుసుధామయపాద, నృత్యగీ

తాదివినోద, భద్రగిరిదాశరథీ! కరుణాపయోనిధీ!

**టీక :**

**శ్రీ-ప్రద = సంపదలను ఇచ్చేవాడా!**

**భక్తి-నమ్ర-సనక-ఆది-సమర్చిత-పాద = సనకుడు మొదలైనవాళ్ళు భక్తితో వినయంగా సేవించే పాదాలు ఉన్నవాడా!**

**సర్వ-దిక్-వ్యాప్త-యశః-విశాల = అన్నిదిక్కులకూ వ్యాపించిన కీర్తితో ప్రకాశించేవాడా!**

**భువన-ఆవళి-పాలన-కేళి-లోల = లోకాలను రక్షించటం అనే ఆటలో ఉండేవాడా!**

**రాజ-కుల-అబ్ధి-రాజ = రాజుల వంశం అనే సముద్రానికి చంద్రుడిలాంటి వాడా!,**

**భయ-దుఃఖ-లతా-సిత-ఖడ్గ = భయాలు, దుఖాలు అనే తీగలకు పదునైన కత్తిలాంటి వాడా!**

**నృత్య-సంగీత-వినోద = నృత్యసంగీతాలతో వినోదించేవాడా!**

**దాసం, మాం,అవ = దాసుడనైన నన్ను కాపాడు.**

6. **పూర్వకవీన్ ప్రణమ్య, గురుమాతృపితృప్రతిపన్నవందనః**
   **శ్రీరఘునాథ భట్టగురుపూజ్యపదద్వితయం ప్రణమ్య చ**
   **త్వామధికృత్య పద్యశత మర్పయితుం,లఘుధీ రహం యతే!**
   **స్వీకురు తద్రమారమణ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

ఆర్యులకెల్ల మ్రొక్కి, వినతాంగుడనై రఘునాథభట్టరా

చార్యుల కంజలెత్తి, కవిసత్తములన్ వినుతించి, కార్యసా
కర్యమెలర్ప నొక్క శతకంబొనగూర్చి రచింతు నేడు తా
త్పర్యమునన్ గ్రహింపు మిది, దాశరథీ....

**టీక:**

**పూర్వ-కవీస్, ప్రణమ్య = పూర్వకవులకు నమస్కరించి,**
**గురు-మాతృ-పితృ-ప్రతిపన్న-వందనః = గురువులకు, తల్లిదండ్రులకు నమస్కారాలు చేసి,**
**శ్రీరఘునాథభట్ట-గురు-పూజ్య-పద-ద్వితయం, ప్రణమ్య, చ= శ్రీరఘు నాథ భట్టరు గురువుగారి పూజ్య పాదాలకు కూడ నమస్కరించి,**
**లఘు-ధీః, అహం=అల్పబుద్ధినైన నేను,**
**త్వామ్ , అధికృత్య = నిన్ను ఉద్దేశించి,**
**పద్య-శతమ్,అర్పయితుమ్,యతే = పద్యశతకాన్ని (నూరు పద్యాలను), అర్పించటానికి ప్రయత్నిస్తున్నాను.**
**రమా-రమణ, తత్, స్వీకురు = లక్ష్మీపతీ!, దానిని స్వీకరించు.**

7. **లఘుబదరక్రయార్థ మివ మౌక్తికరాశి మహం ప్రదత్తవాన్**
**మమ కవితాం ఖలాయ మతిదుర్భ్రమతో,ముషితో భవం తదా**
**మమ రసనాంచలం త్వమధిగమ్య పునీహి,సుధామయోక్తిసం**
**హితకృతి మర్పయామి తవ, దాశరథే! కరుణాపయోనిధే!**

**మూలం :**

**మసకొని రేగుబండ్లకును మౌక్తికముల్ వెలబోసినట్లు, దు**
**ర్వ్యసనము జెంది కావ్యము దురాత్ములకిచ్చితి, మోసమయ్యె, నా**
**రసనకుఁ బూతవృత్తి సుకరంబుగఁ జేకురునట్లు వాక్సుధా**

**రసములు చిల్కఁ బద్యముఖరంగమునందు నటింపవయ్య, సం**

**తసమునుఁ జెంది, భద్రగిరిదాశరథీ...**

**టీక :**

**అహమ్ = నేను,**

**మతి-దుః-భ్రమతః = మనస్సు భ్రాంతిపడటం వల్ల,**

**లఘు-బదర-క్రయ-అర్థమ్= అల్పమైన రేగు పళ్ళను కొనటానికి,**

**మౌక్తిక-రాశిమ్, ఇవ = ముత్యాలరాశిని ఇచ్చినట్లు,**

**మమ, కవితామ్, ఖలాయ, ప్రదత్తవాన్= నా కవితను దుర్మార్గుడికి ఇచ్చాను.**

**తదా, ముషితః, అభవమ్ = అప్పుడు మోసపోయాను.**

**త్వమ్, మమ, రసనా-అంచలమ్,అధిగమ్య, పునీహి = నీవు నానాలుక కొనను చేరి, దానిని పవిత్రంగా చేయి.**

**తవ, సుధా-మయ-ఉక్తి-సంహిత-కృతిమ్,అర్పయామి= నీకు, అమృతంలాంటి వాక్యాలతో కూర్చిన కావ్యాన్ని సమర్పిస్తాను.**

**8. విపులభుజాంతరస్ఫురితహార! తమాలవిభాశరీర! సం-**

**సరణవికారదూర! పరతత్త్వవిహార ! భజద్ద్రుపాదప!**

**వారితపాపవార ! ఖరదైత్యవనాంతకుఠార! పాహి మాం**

**సకలజగజ్జనోద్ధరణ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

శ్రీరమణీయహార, యతసీకుసుమాభశరీర, భక్తమం

దార, వికారదూర, పరతత్త్వవిహార, త్రిలోకచేతనో

ద్ధార, దురంతపాతకవితానవిదూర, ఖరాదిదైత్యకాంతారకుఠార,

భద్రగిరిదాశరథీ...

టీక:

విపుల-భుజ-అంతర-స్ఫురిత-హార = విశాలమైన వక్షస్సు మీద వెలిగే హారాలు ఉన్నవాడా!

తమాల-విభా-శరీర = చీకటి కానుగు చెట్టులాగా నల్లని శరీరం ఉన్నవాడా!

సంసరణ-వికార-దూర = సంసారపు వికారాలకు అందనివాడా!

పర-తత్త్వ- విహార = పరతత్త్వమందు విహరించే వాడా!

భజత్-ద్యు-పాదప = సేవించేవాళ్ళకు కల్పవృక్షం లాంటివాడా!

వారిత-పాప-వార = పాపాల సమూహాలను పోగొట్టిన వాడా!

ఖర-దైత్య-వన-అంత-కుఠార = ఖరుడనే రాక్షసుడు అనే అడవియొక్క నాశనానికి గొడ్డలి లాంటివాడా!

సకల-జగత్- జన- ఉద్ధరణ = అన్నిలోకాలజనులనూ ఉద్ధరించే వాడా!

మాం, పాహి = నన్ను కాపాడు.

9. పాపలతాలవిత్ర! ఖరదూషణకాననవీతిహోత్ర! భూ
రక్షణకార్యపాత్ర! ఘనవంద్య పవిత్ర చరిత్ర! మామవ!
నీరజపత్రనేత్ర! భవబంధ విమోచనసూత్ర! నీరద-
శ్యామలగాత్ర ! భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!

**మూలం :**

**దురితలతాలవిత్ర, ఖరదూషణకాననవీతిహోత్ర, భూ**
**భరణకళావిచిత్ర, భవబంధవిమోచనసూత్ర, చారువి**
**స్ఫురదరవిందనేత్ర, ఘనపుణ్యచరిత్ర, వినీలభూరికం**
**ధరసమగాత్ర, భద్రగిరిదాశరథీ....**

టీక:

పాప-లతా-లవిత్ర = పాపాలనే తీగలపాలిటి కొడవలివంటి వాడా!

ఖర-దూషణ-కానన-వీతిహోత్ర = ఖరుడు దూషణుడు అనే అడవులపాలిటి అగ్ని లాంటి వాడా!

భూ-రక్షణ-కార్య-పాత్ర = భూమిని-లేదా లోకాన్ని- కాపాడే పనికి తగిన వాడా!

ఘన-వంద్య-పవిత్ర-చరిత్ర = గొప్పవాళ్ళు పొగడదగ్గ పవిత్రమైన చరిత్ర ఉన్నవాడా!

నీరజ-పత్ర-నేత్ర = తామరదళాలలాంటి కళ్ళు ఉన్నవాడా!

భవ-బంధ-విమోచన-సూత్ర = పుట్టుక అనే బంధంనుండి విడివడటానికి సూత్రంవంటి వాడా! ( సూత్రం = *ఒకదానిని దేనినైన సాధించే నియమం*)

నీరద-శ్యామల-గాత్ర = మేఘంవంటి నీలదేహం ఉన్నవాడా!

మాం అవ = నన్ను కాపాడు.

**10. కాంచనచేలభాస! జనికాననశాతకుఠార! సజ్జన-**
**త్రాణ! సురస్తవార్హగుణ! చండధనుశ్శరఖండితాహిత!**
**చందనకుందచంద్రఘనసారశరజ్జలదాభ కీర్తిమన్!**
**మా మరిషట్క భీత మవ దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

కనకవిశాలచేల, భవకాననశాతకుఠారధార, స
జ్జనపరిపాలశీల, దివిజస్తుతసద్గుణకాండ, కాండసం
జనితపరాక్రమక్రమవిశారద, శారదకందకుందచం
దనఘనసారసారయశ, దాశరథీ....

టీక:

కాంచన-చేల-భాస = పసుపువలె పచ్చని వస్త్రాలతో ప్రకాశించే వాడా!

జని-కానన-శాత-కుఠార = పుట్టుక అనే అడవిపాలిటి పదునైన గొడ్డలి లాంటివాడా!

**సజ్జన-త్రాణ = సజ్జనులను కాపాడేవాడా!**

**సుర-స్తవ-అర్హ-గుణ = దేవతల పొగడ్తలకు తగ్గ సద్గుణాలు ఉన్నవాడా!**

**చండ-ధనుః-శర-ఖణ్డిత-అహిత = భయంకరమైన ధనుర్బాణాలతో శత్రువులను సంహరించినవాడా!**

**చందన-కుంద-చంద్ర-ఘనసార-శరత్-జలద-ఆభ-కీర్తిమస్ = చందనమూ, చంద్రుడూ, కర్పూరమూ, శరత్కాలమేఘము - వీటివలె స్వచ్ఛమైన కీర్తి ఉన్న వాడా!**

**అరి-షట్క-భీతమ్ = ఆరుగురు శత్రువులకు (కామాదులకు )భయపడుతున్న మామ్, అవ = నన్ను కాపాడు.**

**11. శ్రీరఘువంశవారినిధిచంద్ర! పవిత్రభవత్పదద్వయం**
**పూజయితుం యతే విలసితోత్పలచంపకవృత్తవాక్సుమైః,**
**దేవ ! బుధైః కృతం మహ దివార్చన మేతదపి ప్రియం త్వయా**
**స్వీక్రియతాం సతాం శరణ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలము :

శ్రీరఘువంశతోయధికి శీతమయూఖుడవైన నీ పవి
త్రోరుపదాబ్జముల్ వికసితోత్పలచంపకవృత్తమాధురీ
పూరితవాక్ప్రసూనములఁ బూజలొనర్చెదఁ, జిత్తగింపుమీ
తారకనామ, భద్రగిరిదాశరథీ...

**టీక:**

**శ్రీరఘువంశ-వారి-నిధి-చంద్ర = శుభమైన రఘువంశమనే సముద్రానికి చంద్రుడిలాంటి వాడా!**

**పవిత్ర-భవత్-పద-ద్వయమ్ = పవిత్రమైన నీ పాదాలను,**

**విలసిత-ఉత్పల-చంపక-వృత్త-వాక్-సుమైః = అందమైన ఉత్పలమాల,**

చంపకమాల అనే వృత్తాలలో ఉన్న మాటలనే పువ్వులతో,

పూజయితుం, యతే = = పూజించటానికి ప్రయత్నిస్తున్నాను.

సతాం, శరణ, దేవ = సజ్జనులకు దిక్కైన స్వామీ!

బుద్ధైః, కృతమ్, మహత్, అర్చనమ్, ఇవ =పండితులు చేసిన గొప్ప పూజలాగా,

ఏతత్, అపి, త్వయా, ప్రియమ్, స్వీక్రియతామ్ = ఇది కూడ, నీచేత ఇష్టంగా స్వీకరించబడుగాక(నీవు ఇష్టంగా స్వీకరించు.).

**12. అసరసధీ, రనన్యసమకావ్యమనోహరతాం విలోక్య, కిం**
**ప్రజతి రసానుభూతి మిహ,తా మతులాం సరసా ఇవోత్తమాః?**
**ద్రవతి న వింధ్యభూధరశిలావళీ, రుజ్జ్వలచంద్రచంద్రికా**
**వితతిషు చంద్రకాంత ఇవ ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

గురుతరమైన కావ్యరసగుంభన కబ్బుర మంది ముష్కరుల్
సరసుల మాడ్కి సంతసిలఁ జాలుదు రోటు, శశాంకచంద్రికాం
కురముల కిందుకాంతమణికోటి స్రవించిన భంగి వింధ్యభూ
ధరమునఁ (జా)గారునే శిలలు, దాశరథీ...

టీక:

న-అన్య-సమ-కావ్య-మనోహరతామ్,విలోక్య = సాటిలేని కావ్యసౌందర్యాన్ని చూసి,

ఇహ = దీనిలో,

ఉత్తమాః సరసాః ఇవ = ఉత్తములైన సరసులలాగా,

న-సరస-ధీః = సరసమనస్కుడు కానివాడు,

అ-తులామ్, తామ్, రస-అనుభూతిమ్, ప్రజతి, కిమ్ = పోల్చి చెప్పటానికి

వీలులేని ఆ రసానుభూతిని పొందుతాడా?

ఉజ్జ్వల-చంద్ర-చంద్రికా-వితతిషు = వెల్లివిరిసిన వెన్నెలలో,

చంద్రకాంతః, ఇవ = చంద్రకాంతశిలలాగా,

వింధ్య-భూ-ధర-శిలా-ఆవళిః,న ద్రవతి= వింధ్యపర్వతపు రాళ్ళరాశి ద్రవించదు.

**13. రచన మపణ్డితస్య మమ, దోషసమన్విత మస్తు నామ;యత్,**
**త్వదనఘ నామయుక్త మతి పూతమిదం భవతి ప్రజాప్రియం;**
**ప్రవహతు నామ వక్రగతి రభ్రసరిన్మలినాన్వితాపి,కిం**
**త్యజతి పవిత్రతాం జగతి? దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

తరణికులేశ, నా నుడులఁ దప్పులుగల్గిన. నీదు నామ స
ద్విరచితమైన కావ్యము పవిత్రము గాదె, వియన్నదీజలం
బరుగుచు వంక యైన మలినాకృతిఁ బారినఁ దన్మహత్త్వముం
దరమె గణంప నెవ్వరికి దాశరథీ...

టీక:

అ-పణ్డితస్య, మమ, రచనమ్ = పండితుడను కాని నా రచన,

దోష-సమన్వితమ్, అస్తు,నామ = తప్పులతో ఉన్నదైతే కావచ్చుగాక!,

త్వత్-అనఘ-నామ-యుక్తమ్,యత్, ఇదమ్=నీ పవిత్రనామంతో కలిసి ఉన్న ఇది

అతిపూతమ్, ప్రజా-ప్రియమ్, భవతి = ఎంతో పవిత్రమూ జనప్రియమూ

ఔతుంది.

అభ్ర-సరిత్ = ఆకాశగంగ,

వక్ర-గతిః మలిన-అన్వితా అపి ప్రవహతు నామ = వంకరనడక గలది,

మలినాలతో కలిసి ఉన్నది కూడ ఐ ప్రవహించవచ్చు గాక!

జగతి పవిత్రతామ్ త్యజతి కిమ్ = లోకంలో తన పవిత్రతను వదలి వేస్తుందా?

**14. భవతి తవాభిధాన మఘు వారినిధేర్బడబాముఖానలో;**

**దురపగమస్య సంసరణ రూపదవస్య సుధాప్రవర్షణం;**

**అగణితదుర్విధానతరుదుర్మతఘోరతరాటవీభువో**

**నిశితకుఠారికా భవతి; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

దారుణపాతకాబ్ధికి సదా బడబాగ్ని, భవాకులార్తివి

స్తారదవానలార్చికి సుధారసవృష్టి, దురంతదుర్మతా

చారభయంకరాటవికిఁ జండకఠోరకుఠారధార, నీ

తారకనామ మెన్నుకొన దాశరథీ...

**టీక:**

**తవ అభిధానమ్ = నీ పేరు,**

**అఘు-వారి-నిధేః, బడబా-ముఖ-అనలః భవతి = = పాపాలనే సముద్రానికి, బడబాగ్ని ఔతుంది.**

**దురపగమస్య ,సంసరణ-రూప-దవస్య = తప్పించుకోవటానికి సాధ్యం కాని, సంసారరూపమైన దావాగ్నికి,**

**సుధా-ప్రవర్షణమ్ = అమృతపు వాన ఔతుంది.**

**న-గణిత-దుర్విధాన-తరు-దుర్మత-ఘోరతర-అటవీ-భువః = లెక్కలేనన్ని దురాచారాలు అనే చెట్లు ఉన్న ఎన్నో చెడు సంప్రదాయాలనే అటవీభూమికి,**

**నిశిత-కుఠారికా భవతి = పదునైన గొడ్డలి ఔతుంది.**

**15. ద్రుపదనృపాత్మజా ద్విరదనాథ విభీషణ గౌతమాంగనా-**

**విపదపనోదిబంధు రితి, యద్వినుతం త్రిజగజ్జనైః పురా;**

**గిరిదుహితు,శ్శివస్య యదమోఘమను ; స్తవ నామ పావనం**

**నటతు ముఖే ౨నిశం మమచ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

హరునకు నవ్విభీషణున కద్రిజకుం దిరుమంత్రరాజమై,
కకరికి నహల్యకుం ద్రుపదకన్యకు నార్తి హరించు చుట్టమై
పరగిన యట్టి నీ పతితపావననామము జిహ్వపై నిరం
తరము నటింపఁ జేయు మిక, దాశరథీ...

**టీక :**

**ద్రుపద-నృప-ఆత్మజా-ద్విరద-నాథ-విభీషణ-గౌతమ-అంగనా-విపత్-అపనోది-బంధుః ఇతి = ద్రౌపది, ఏనుగు, విభీషణుడు, అహల్య అనేవాళ్ళ ఆపదలను పోగొట్టిన చుట్టం అని,**

**పురా త్రి-జగత్-జనైః యత్ వినుతమ్ = పూర్వం ముల్లోకాల ప్రజలూ దేనిని పొగిడారో,**

**గిరి-దుహితుః శివస్య చ = పార్వతికీ శివుడికీ,**

**యత్ అమోఘ-మనుః =ఏది తిరుగులేని మంత్రమో,**

**తవ పావనం నామ = నీ పవిత్రమైన ఆ నామం,**

**మమ ముఖే చ అనిశమ్ నటతు = నా నోటిలో కూడ ఎప్పుడూ ఆడుతూ ఉండాలి.**

**16\. వార్ధక ఆగతే, కఫనిరుద్ధగళే, గదపీడితే తను-,
ష్యగ్రతలస్థితేషు యమసేవిషు, బాంధవపూరితే గృహే;
త్వత్పదయుగ్మ సంస్మరణమస్తు మమాథ నవా, తతో భజే
త్వామధునైవ; భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

ముప్పునఁ గాలకింకరులు ముంగిట వచ్చిన వేళ, రోగముల్
గొప్పరమైనచోఁ గఫము కుత్తుక నిండిన వేళ, బాంధవుల్
గప్పిన వేళ, మీ స్మరణ గల్గునొ కల్గదొ, దాని కిప్పుడే
తప్పక చేతు మీ భజన, దాశరథీ...

**( చేతును అనేది తప్పు అని, చేయుదును అని అనాలని, వ్యాకరణం.)**

**టీక :**

**వార్ధకే ఆగతే = ముదుసలితనం వచ్చినప్పుడు,**

**కఫ-నిరుద్ధ-గళే = గొంతుకు కళ్ళె అడ్డం పడ్డప్పుడు,**

**తనుషి, గద-పీడితే = శరీరం రోగాలతో బాధపడుతున్నప్పుడు,**

**గృహే, బాంధవ-పూరితే = ఇల్లు చుట్టాలతో నిండిపోయినప్పుడు**

**(*అంత్యసమయంలో అని అర్థం*),**

**మమ = నాకు,**

**త్వత్-పద-సంస్మరణమ్,అస్తు, అథ, న, అస్తు, వా = నీ పదధ్యానం,**

**కలుగవచ్చు లేదా కలుగక పోవచ్చు.**

**తతః, అధునా, ఏవ, త్వామ్, భజే = అందువల్ల, ఇప్పుడే నిన్ను సేవిస్తాను.**

**17. "రామ! హరే! దయానిలయ! పాతకపావననామకేతి యే**
**నామ వదంతి , మచ్ఛిరసి తత్పదధూళికణాన్ వహామ్యహమ్.**
**మా వ్రజతేదృశాన్ ప్రతి కదాపి, న విస్మరతే" తి కింకరాన్**
దండధరోఽపి **శాస్తికిల దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

'పరమదయానిధే, పతితపావననామహరే' యటంచు సు
స్థిరమతులై సదా భజం సేయు మహాత్ముల పాదధూళి నా

శిరమునఁ దాల్తు, మీరటకుఁ జేరకు డంచు యముండు గింకరో

త్కరమున కానబెట్టు నట, దాశరథీ...

**టీక:**

**రామ, హరే, దయా-నిలయ = రామా! హరీ! = ' దయకు నెలవైనవాడా!...'**

**పాతక-పావన-నామక ='పాపాత్ములను పవిత్రులనుగా చేసే పేరుగలవాడా!...'**

**ఇతి = ' అని,...**

**యే, నామ, వదంతి = 'ఎవరు నామం పలుకుతూ ఉంటారో...'**

**తత్-పద-ధూళి-కణాస్ = 'వాళ్ళ కాలి దుమ్ము రేణువులను...'**

**అహమ్, మత్-శిరసి, వహామి = 'నేను నా తలమీద ధరిస్తాను...'**

**కదా, అపి, ఈదృశాస్, మా, వ్రజత, న, విస్మరత, ఇతి = ' ఎప్పుడూ ఇటువంటి వాళ్ళ దగ్గరకు వెళ్ళకండి. మరవకండి.' - అని,**

**దణ్డధరః అపి కింకరాన్ శాస్తి కిల = = యముడు కూడ తన సేవకులను ఆదేశిస్తాడట!**

**18. ఆత్మభువః పితాసి; సనకాది పురాణమహాత్మనామ్ పరం**
**తత్త్వమసి; ద్విజర్షిమునినాథగణస్య తు దైవతం పరం;**
**శ్రేష్ఠతమోసి సూర్యకుల భూమిభృతాం; పరిపూర్ణ! పక్షిరాట్**
**కేతన! సంశ్రితోస్మి తవ దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

అజునకుఁ దండ్రివయ్యు, సనకాదులకున్ బరతత్త్వమయ్యు, స

ద్ద్విజమునికోటికెల్లఁ బరదేవతవయ్యు, దినేశవంశభూ

భుజులకు మేటివయ్యుఁ, బరిపూర్ణుడవై వెలుగొందు పక్షిరా

డ్ధ్వజ మిముఁ బ్రస్తుతించెదను దాశరథీ...

టీక :

ఆత్మభువః, పితా, అసి = నీవు బ్రహ్మకు తండ్రివి.

సనక-ఆది-పురాణ-మహాత్మనామ్, పరం, తత్త్వమ్, అసి = సనకుడు మొదలైన ప్రాచీనమహాత్ములకు పరతత్త్వానివి.

ద్విజ-ఋషి-ముని-నాథ-గణస్య. తు. పరం. దైవతమ్ = బ్రాహ్మణులు, మునులు, ఋషులకైతే, పరదైవతానివి.

సూర్య-కుల-భూమి-భృతామ్, శ్రేష్ఠతమః, అసి = సూర్యవంశపు రాజులలో, అత్యుత్తముడవు.

పక్షి-రాట్-కేతన = గరుత్మంతుడు ధ్వజంగా ఉన్నవాడా!

పరిపూర్ణ = సర్వసంపూర్ణా!,

తవ, సంశ్రితః, అస్మి = నేను నీకు ఆశ్రితుడను.

19. పణ్డిత రక్షకస్య, దశకణ్ఠ విలుణ్ఠన చండకాండ కా-
ణ్డాస కలావిదః, సకలపాపవిమోచనశక్తిశాలినః,
ధాత్రవృషార్చితస్య, తవ, విశ్రుతకీర్తివధూగళస్థలే,
మత్కవితాస్తు హార ఇవ; దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

పండితరక్షకుండఖిలపాపవిమోచను డబ్జసంభవా
ఖండలపూజితుండు దశకంఠవిలుంఠనచండకాండకో
దండకలాప్రవీణుడవు తావకకీర్తివధూటి కిత్తుఁ బూ
దండలుగాగ నా కవిత దాశరథీ...

టీక :

పణ్డిత-రక్షకస్య = జ్ఞానులను కాపాడేవాడవు ( ఐన నీయొక్క),

దశకణ్ఠ-విలుణ్ఠన-చండ-కాణ్డ-కాణ్డాస-కళా-విదః = రావణుణ్ణి చంపటంలో

ప్రచండమైన చాపకళావేత్తవు ( ఐన నీయొక్క ),

సకల-పాప-విమోచన-శక్తి-శాలినః = అన్నిపాపాలనుండీ విడిపించగల

శక్తిగలవాడవు ( ఐన నీయొక్క),

ధాతృ-వృష-అర్చితస్య, తవ= బ్రహ్మ ఇంద్రుడూ పూజించేవాడవూ ఐన నీయొక్క,

విశ్రుత-కీర్తి-వధూ-గళ-స్థలే = ప్రఖ్యాతమైన కీర్తికాంత కంఠంలో,

మత్-కవితా, హారః, ఇవ, అస్తు = నా కవిత్వం ముత్యాల దండ లాగా ఉండాలి

**20. భద్రగిరిర్వికుణ్ఠమిహ; భూమిసుతా కమలాచ; వైష్ణవాః**
**పారిషదాస్తు తే; సకల దోషహరా విరజైవ గౌతమీ;**
**ఏవ మిహావతీర్య, నిజ భక్త జనోద్ధరణేచ్ఛయా వసన్,**
**త్వం తు స ఏవ విష్ణు రసి; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

శ్రీరమ సీతగాగ, నిజసేవకబృందము వీరవైష్ణవా

చారజనంబుగాగ, విరజానది గౌతమిగా, వికుంఠము

న్నారయ భద్రశైలసిఖరాగ్రముగాగ వసించు చేతనో

ద్ధారకుడైన విష్ణుడవు, దాశరథీ...

టీక:

ఇహ = ఈ లోకంలో,

భద్రగిరిః, వికుణ్ఠమ్ = భద్రాచలమే వైకుంఠం.

భూమి-సుతా, కమలా, చ = సీతేమో లక్ష్మీదేవి.

వైష్ణవాః, తు, తే, పారిషదాః = విష్ణుభక్తులేమో నీ సభాసదులు.

సకల-దోష-హరా, గౌతమీ, విరజా, ఏవ = అన్నిపాపాలనూ పోగొట్టే గోదావరి ఆ విరజానది.

ఏవం, అవతీర్య = ఈ విధంగా అవతరించి,

నిజ-భక్త-జన-ఉద్ధరణ-ఇచ్ఛయా, ఇహ, వసస్, త్వం, తు, = నీ భక్తులను కాపాడే ఉద్దేశంతో ఈ లోకంలో నివసించే నీవు,

స, విష్ణుః, ఏవ, అసి = సాక్షాత్తూ ఆ విష్ణువువే.

**21. భద్రమపశ్యమత్రగిరి, మన్వచలం సరితం చ గౌతమీం,**

**భూమిసుతా మపశ్య, మరిశంఖశరాసనసాయకా నపి ,**

**త్వాం చ సలక్ష్మణం ప్రణతపాలనలోల ; మియం కృతార్థతా.**

**లోకవిమర్దిదైత్యహర! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

కంటి నదీతటంబుఁ, బొడగంటిని భద్రనగాధివాసమున్,

గంటి నిలాతనూజ, నురుకార్ముకమార్గణశంఖచక్రముల్

గంటిని, మిమ్ము లక్ష్మణునిఁ గంటిఁ, గృతార్థుడనైతి నో జగ-

త్కంటకదైత్యనిర్దళన, దాశరథీ...

టీక:

ఇత్ర = ఇక్కడ,

భద్రమ్, గిరిమ్, అపశ్యమ్ = భద్రాచలాన్ని చూసాను.

అను-అచలమ్, గౌతమీమ్, సరితమ్, చ = కొండ పక్కనే గోదావరీనదిని కూడా చూసాను.

భూమి-సుతామ్, అపశ్యమ్ = సీతను చూసాను.

అరి-శంఖ-శరాసన-సాయకాన్, అపి = చక్రాన్నీ శంఖాన్నీ ధనుస్సునూ బాణాలనూ కూడ చూసాను.

స-లక్ష్మణమ్ = లక్ష్మణుడితోపాటు ఉన్న,

ప్రణత-పాలన-లోలమ్, త్వామ్, చ = నమస్కరించేవాళ్ళను కాపాడి తీరే వాడిని నిన్ను కూడా చూసాను.

లోక-విమర్ది-దైత్య-హర = ప్రజలను పీడించే రాక్షసులను చంపేవాడా! కృతార్థతా ఇయమ్ = కృతార్థత అంటే ఇదీ.

**22. నిర్ధనహాలికస్య హలలగ్న నిధాన మివావకర్షతః ;**

**తీవ్రతృషార్దితస్య జలవ ద్దివిషత్సరితో యథేప్సితం;**

**మానుషజన్మనో దురితభారభృతో మలినాత్మనో వ్యధాః**

**త్వత్పద చింతనం మమచ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

హలికునకున్ హలాగ్రమున నర్థము సేకురుభంగి, దప్పిచే

నలమటఁ జెందువానికి సురాపగలో జలమబ్బినట్లు, దు

ర్మలినమనోవికారియగు మర్త్యుని నన్నొడఁగూర్చి, నీ పయిన్

దలపు ఘటిల్లఁ జేసితివె దాశరథీ...

టీక:

అవకర్షతః, నిః-ధన-హాలికస్య = నేలను దున్నుకొంటూ ఉన్న పేద కర్షకుకి,

హల-లగ్నమ్, నిధానమ్, ఇవ = నాగలికి తగులుకొన్న నిక్షేపం లాగ,

తీవ్ర-తృషా అర్దితస్య = తీవ్రమైన దప్పిగతో బాధపడేవాడికి,

దివిషత్-సరితః, యథా-ఈప్సితమ్, జలమ్ ఇవ = ఆకాశగంగనుండి కోరినంత నీటిలాగ,

మానుష-జన్మనః = మానవజన్మ ఎత్తిన ( నాకు),

దురిత-భార-భృతః = పాపాల భారాన్ని మోస్తూ ఉన్న (నాకు),

మలిన-ఆత్మనః, మమ, చ = కలుషాత్ముడనైన నాకు సైతం,

త్వత్-పద-చింతనమ్, వ్యధాః = నీ పాదధ్యానాన్ని కలిగించావు.

23. తర్కవచో ఽవదారణ విదారణతః  పరతత్త్వభూస్థలాత్,

యస్తు న లబ్ధ ఏవ, స తు రామనిధిః , పునరేష భాగ్యతః

భక్తిమహాంజనేన మమ హస్తవశో ఽభవదద్య; మన్మనః

పద్మగృహం సదా ఽధివస. దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

కొంజక తర్కవాదమను గుద్దలిచేఁ బరతత్త్వభూస్థలిన్

రంజిలఁ ద్రవ్వి కన్గొనని రామనిధానము నేడు భక్తి సి

ద్ధాంజనమందు హస్తగతమయ్యె, బళీ యనగా, మదీయహృ

త్కంజమునన్ వసింపు మిక దాశరథీ...

టీక:

తర్క-వచః-అవదారణ-విదారణతః= తర్కవాదమనే గునపంతో త్రవ్వటంద్వారా,

పర-తత్త్వ-భూ-స్థలాత్ = పరతత్త్వం అనే భూభాగంనుండి,

యః, తు, న, లబ్ధః, ఏవ = ఏదైతే దొరకనేలేదో,

సః, రామ-నిధిః, తు = రాముడనే ఆ నిధి మాత్రం,

భాగ్యతః = అదృష్టం కొద్దీ,

భక్తి-మహా-అంజనేన= భక్తి అనే గొప్ప సిద్ధాంజనం (కాటుక) ద్వారా,

అద్య, మమ, ఏషః, పునః, హస్త-వశః, అభవత్ = ఇప్పుడు నాకు, ఇదుగో మరి చేజిక్కింది!

దాశరథే =రామా!, మత్-మనః-పద్మ-గృహమ్ = నా మనస్సు అనే ఇంటిలో,

సదా అధివస = ఎప్పుడూ ఉండు.

24. "రామ, మనంత పాతకవిరామ, మనర్ఘగుణప్రవల్లికాఽఽ

రామ, మషడ్వికార, మతిశాంతమతిం, సుజనావనవ్రతం,

**భక్తవశం భజే పరమదైవత" మిత్యనిశం పదద్వయీ**

**కంజయుగం భజామి తవ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

రాముడు ఘోరపాతకవిరాముడు , సద్గుణకల్పవల్లికా

రాముడు , షడ్వికారజయరాముడు , సాధుజనావనవ్రతో

ద్దాముడు , రాముడే పరమదైవము మాకని, మీ యడుంగు గెం

దామరలన్ భజించెదను దాశరథీ...

**టీక:**

**అనంత-పాతక-విరామమ్ = అంతులేని పాపాలను పొగొట్టేవాడూ,**

**అనర్ఘ-గుణ-ప్రవల్లికా-ఆరామమ్ = వెలలేని సద్గుణాలనే తీగలకు**

**తోటవంటి వాడూ,**

**అ-షట్-వికారమ్ = (*అనిత్యమైన వస్తువులకు ఉండే జన్మ, స్థితి, పరిణామం, వృద్ధి, జర,నాశం అనే*) ఆరు రకాలైన మార్పులు లేనివాడూ,**

**అతి-శాంత-మతిమ్ =ఎంతో ప్రశాంతమైన మనస్సు గలవాడూ,**

**సుజన-అవన-వ్రతమ్ = సజ్జనులను కాపాడటమనే నియమం ఉన్నవాడూ,**

**భక్త-వశమ్ = భక్తులకు స్వాధీనుడూ,**

**పరమ-దైవతమ్ = శ్రేష్ఠదైవతమూ ఐన,**

**రామమ్, భజే, ఇతి = రాముణ్ణి సేవిస్తాను, అని,**

**అనిశమ్, తవ పద-ద్వయీ-కంజ-యుగమ్, భజామి = ఎప్పుడూ, నీ పాదాల జంట అనే తామరదోయిని సేవిస్తాను.**

**25. ఉజ్ఝితశర్కరాః వికృత నింబదళాశనలోలుపా ఇవ**

**క్షుద్రజనాః భవంత మపహాయ భజంతి బహూన్ లఘూన్ సురాన్;**

**మైవ; ముపాశ్రయోస్తి యది స త్వ; మథాస్త్యపవర్గద , స్సచ**

**త్వం; కిమనేకవాగ్భి రిహ? దాశరథే! కరుణాపయోనిధే!**

మూల :

చక్కెర మాని వేముఁ దినఁజాలిన కైవడి మానవాధముల్

పెక్కురు బక్క దైవముల వేమరుఁ గొల్చెద రట్లు కాదయా,

మ్రొక్కిన నీక మ్రొక్కవలె, మోక్ష మొసంగిన నీవ యీవలెన్,

దక్కిన మాట లేమిటికి దాశరథీ...

**టీక:**

**ఉజ్ఝిత-శర్కరాః = పంచదారను వదలి(న వారై),**

**వికృత-నింబ-దళ-అశన-లోలుపాః ఇవ = వికారంగా ఉండే వేప ఆకులను తినటంలో మునిగిపోయే వాళ్ళలాగా,**

**క్షుద్ర-జనాః = అల్పులైన వాళ్ళు,**

**భవంతమ్, అపహాయ = నిన్ను వదలిపెట్టి,**

**లఘూన్, సురాన్, బహూన్, భజంతి = అల్పదేవతలను ఎందరినో సేవిస్తుంటారు.**

**మా, ఏవమ్ = ఇట్లా కాదు/ చేయగూడదు.**

**ఉపాశ్రయః, యది, సః, త్వం= ఆశ్రయించదగ్గ వాడు- అంటూ ఉంటే,వాడు నీవే.**

**అపవర్గదః, అథ, అస్తి, సః, చ, త్వమ్ = మోక్షమిచ్చేవాడు ఉన్నాడూ - అంటే, వాడుగూడ నీవే.**

**ఇహ, అనేక-వాగ్భిః, కిమ్ = ఈ విషయంలో పెక్కుమాటలు ఎందుకు?**

**26. 'రే'తి ముఖాక్షరం తు తవ నామ్ని,బహిష్కురుతే ముఖా దఘం,**

**'మే' త్యపరం తు పాపపునరాగమరోధికవాటవద్భవేత్;**

**ఇత్యుదితేఽప్యహో! న తవ నామ భజంతి బతాధమాః; నచేత్,**

**కా విపదః ప్రభౌ త్వయి చ, దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

రా కలుషంబులెల్ల బయలంబడఁ ద్రోచిన, మా కవాటమై

దీకొని ప్రోచు నిక్కమని ధీయుతులెన్నఁ, దదీయవర్ణముల్

గైకొని భక్తిచే నుడువఁ గానరు గాక, విపత్పరంపరల్

దాకొనునే జగజ్జనుల దాశరథీ...

**టీక :**

**తవ, నామ్ని = నీ పేరులో,**

**రా, ఇతి, ముఖ-అక్షరం, తు = 'రా' అనే మొదటి అక్షరమేమో,**

**ముఖాత్, అఘమ్, బహిష్కురుతే = నోటి ద్వారా పాపాన్ని బయటకు నెట్టివేస్తుంది.**

**మ, ఇతి, అపరమ్, తు = 'మ' అనే ఇంకొకటేమో,**

**పాప-పునః-ఆగమ-రోధి-కవాటవత్, భవేత్ = పాపాల తిరుగు రాకను అడ్డగించే తలుపులాగా ఉంటుంది.**

**ఇతి, ఉదితే, అపి = ఇట్లా చెప్పినా కూడ,**

**అహో, బత = అయ్యో పాపం!,**

**అధమాః, తవ, నామ, న, భజంతి! = అల్పులు నీ నామాన్ని సేవించరే!**

**న, చేత్ = లేకపోతే,**

**త్వయి, ప్రభౌ, చ, విపదః, కాః=నీవు రక్షకుడిగా ఉండగా కూడ ఆపదలేమిటి?**

**27. 'రామ! హరే! కకుత్స్థ కులసోమ! కపీశ్వరపాల! జానకీ-**

**నాథ! జగత్పతే! దశముఖేభహరే! పరమే" తి భక్తితః**

**దర్దురవద్రటంతి తవనామ జనా ఇహ యే తు, తే, పరం**

**ధామ తవ వ్రజంతి ఖలు దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

రామ హరే కకుత్స్థకులరామ హరే రఘురామరామ శ్రీ

రామ హరే యటంచు మది రంజిల భేకగళంబు లీల నీ

నామము సంస్మరించిన జనంబు, భవం బెడఁబాసి త్వత్పరం

ధామనివాసు లౌదు రట దాశరథీ...

**టీక :**

**రామ! హరే ! = ' రామా! హరీ!...'**

**కకుత్స్థ-కుల-సోమ = ' కకుత్స్థుడి వంశానికి చంద్రుడిలాంటి వాడా!...'**

**కపి-ఈశ్వర-పాల = ' సుగ్రీవుడిని రక్షించిన వాడా!...'**

**జానకీ-నాథ! జగత్-పతే! = ' సీతాపతీ! లోకాలను రక్షించే వాడా!...'**

**దశముఖ-ఇభ-హరే! పరమ! = ' రావణుడనే ఏనుగుపాలిటి సింహంవంటి వాడా! అన్నిటికంటె/అందరకంటె పైన ఉన్నవాడా!'**

**ఇతి భక్తితః = అని, భక్తితో,**

**ఇహ యే తు తవ నామ దర్దురవత్ రటంతి = ఈ లోకంలో ఎవరైతే నీ పేరును కప్పలలాగా అరుస్తూ ఉంటారో,**

**తే పరం తవ ధామ వ్రజంతి ఖలు = వాళ్ళు అత్యున్నతమైన నీ నిలయాన్ని చేరుతారు గదా!**

**28. కశ్చన శర్కరాం భజతి, కశ్చన సుందర యౌవతాధరం,**

**కశ్చన సారఘేయ మధు, చిత్తహరం మధురం చ వస్త్వితి;**

**మూఢధియో విదంతి నహి!కింన్వపరం,మధురం, సుఖావహం**

మూలం :

**రామపదామృతాదపిచ? దాశరథే! కరుణాపయోనిధే!**

చక్కెర లప్పకున్ మిగుల జవ్వని కెంజిగురాకుమోవికిన్
జొక్కపు జుంటితేనియకుఁ జొక్కిలుచున్ గనలేరుగాక, నే
డక్కట రామనామమధురామృత మానుటకంటె సౌఖ్యమా
తక్కిన మాధురీమహిమ, దాశరథీ...

**టీక :**

**చిత్త-హరం, మధురమ్, చ, వస్తు, ఇతి = మనోహరమూ మధురమూ ఐన వస్తువనుకొని,**

**కః,చ,న, శర్కరామ్ = ఒకడు చక్కెరను,**

**కః,చ,న సుందర-యౌవత-అధరమ్ = ఒకడు అందమైన యువతుల పెదవిని,**

**కశ్చన, సారఘేయ-మధు, భజతి = ఒకడు తేనెటీగలుపెట్టిన తేనెను ఆస్వాదిస్తాడు.**

**మూఢ-ధియః, విదంతి, నహి = మూఢులు తెలుసుకోలేరు సుమా! రామ-పద-అమృతాత్, అపి,చ= రామ అనే మాట అన్న అమృతం కంటేకూడ, మధురమ్, సుఖ-ఆవహమ్, అపరమ్, కిమ్, ను! = తీయనిదీ సుఖకరమూ, మరొకటి ఏదో మరి !**

29. **త్వాం హృది యస్తు విశ్వసితి తస్య వినశ్యతి కిం న పాప మ-**
**ద్రీంద్రసమం చ? స వ్రజతి మాఘవనీం విభవోన్నతిం న కిం?**
**ముక్తిసతీ చ కిం స్వయము పైతి న తం,మహిమా మహానయం**
**తారకనామ్న ఏవ తవ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

అండజవాహ నిన్ను హృదయంబున నమ్మినవారి పాపముల్
గొండలవంటివైన వెసఁ గూలి నశింపక యున్నె? సంతతా
ఖండలవైభవోన్నతులు గల్గక మానునె, మోక్షలక్ష్మి కై
దండ యొసంగ కున్నె తుద, దాశరథీ...

**టీక:**

**యః, తు, హృది, త్వామ్, విశ్వసితి = ఎవడైతే మనసులో నిన్ను నమ్ముకొంటాడో,**

**తస్య, పాపమ్, అద్రి-ఇంద్ర-సమమ్, చ, వినశ్యతి, కిమ్, న = వాడి పాపం హిమాలయమంతదైనా సరే, నశించిపోదా?**

**సః, మాఘవనీమ్, విభవ-ఉన్నతిమ్, వ్రజతి, కిమ్, న = వాడు ఇంద్రవైభవోన్నతిని పొందడా ?**

**తమ్, ముక్తి-సతీ, చ, స్వయమ్, ఉపైతి, కిమ్, న! = వాణ్ణి ముక్తికాంత కూడ తనంతతానే వచ్చి చేరదా!**

**అయమ్, మహాన్, మహిమా, తవ,,తారక-నామ్నః, ఏవ = ఈ గొప్ప ప్రభావం ఒక్క నీ తారకనామానికి మాత్రమే.**

**30. తావకనీలమేఘరుచిరూప సుధారస, ముత్సుకః పయో**
**మస్త్వివ శర్కరాసహిత, మౌషధ మాతురవ త్పిబామ్యహం;**
**ప్రేమకరణ్డకా ద్వమలదాస్యమయాంజలిసంపుటై ర్మహా**
**భాగ్య మితి, ప్రసాద ఇతి; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

చిక్కని పాలపై మిసిమిఁ జెందిన మీగడఁ బంచదారతో
మెక్కిన భంగి, మీ విమలమేచకరూపసుధారసంబు నా

మక్కువ పళ్ళెరంబున సమాహితదాస్య మనేటి దోయిటన్
దక్కె నటంచు జుర్రెదను దాశరథీ...

**( అనేటి = అనెడి . ఈ అనేటి అనేది ఇది వ్యావహారికరూపం.)**

**టీక:**

**తావక-నీల-మేఘ-రుచి-రూప-సుధా-రసమ్ = నీలమేఘం కాంతులతో ఉండే నీ రూపం అనే అమృతరసాన్ని,**

**శర్కరా-సహితమ్, పయః-మస్తు, ఇవ= పంచదారతో కలిసిన పాలమీగడ లాగ,**

**ఔషధమ్, ఆతురవత్ = మందును రోగి త్రాగినట్లు,**

**ప్రేమ-కరణ్డకాత్ =ప్రేమ అనే పాత్రనుండి,**

**విమల-దాస్యమయ-అంజలి-సంపుటైః = నిష్కల్మషమైన సేవ అనే దోసిళ్ళతో,**

**మహా-భాగ్యమ్, ఇతి, ప్రసాదః, ఇతి = 'నా గొప్ప అదృష్టం!' అనీ, 'నీ అనుగ్రహం!' అనీ,**

**అహమ్, ఉత్సుకః, పిబామి = నేను ఉత్సుకతతో తాగుతాను.**

**31. క్ష్మాతనయా దదాతి ఘనసంపద, మార్తిహరస్తు లక్ష్మణః ,**
**క్లేశహరో మహాన్ స హనుమాన్,తవ నామ సమస్తపాపహృ త్ ;**
**మానవరక్షణార్థ మివ కల్పిత ముజ్జ్వలవజ్రపంజరం,**
**భాతి భవన్మహత్వ మిహ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

సిరు లిడ సీత, పీడ లెగఁ జిమ్ముటకున్ హనుమంతు, డార్తి నో
దరుడు సుమిత్రసూతి, దురితంబులు మానుప రామనామమున్,
గరుణ దలిర్ప మానవులఁ గావగఁ బన్నిన వజ్రపంజరో
త్కరముగదా భవన్మహిమ దాశరథీ...

టీక:

క్ష్మా-తనయా, ఘన-సంపదమ్, దదాతి = సీత గొప్ప సంపదను ఇస్తుంది.

లక్ష్మణః, తు ఆర్తి-హరః = లక్ష్మణుడేమో పీడలను పోగొట్టుతాడు.

మహాన్, సః, హనుమాన్, క్లేశ-హరః = గొప్పవాడు ఆ హనుమంతుడేమో సంకటాలను పోగొట్టుతాడు.

తవ, నామ, సమస్త-పాప-హృత్ = నీ పేరు అన్ని పాపాలనూ పోగొట్టుతుంది.

భవత్-మహత్వమ్ = నీ గొప్పదనం,

మానవ-రక్షణ-అర్థమ్, కల్పితమ్, వజ్ర-పంజరమ్, ఇవ, భాతి = మానవులను కాపాడటానికి నిర్మించిన వజ్రపంజరం లాగా వెలుగుతున్నది.

**32. హలకులిశాంకుశధ్వజశరాసనశంఖరథాంగకల్పవా-**

**ర్భవశుభచిహ్నరాజియుత మార్యహితం తవ పాదయో ర్యుగమ్,**

**మమ నిరతం నిధాయ హృది, మామపి పాలయ గౌతమాంగనా-**

**మివ దురితా; న్నతార్తిహర! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

హలకులిశాంకుశధ్వజశరాసనశంఖరథాంగకల్పకో

జ్వలజలజాతరేఖలను సాంకములై కనుపట్టుచున్న మీ

కలితపదాంబుజద్వయము గౌతమపత్ని కొసంగి నట్లు నా

తలపునఁ జేర్చి కావగదె, దాశరథీ...

టీక:

నత-ఆర్తి-హర = నీకు నమస్కరించే వాళ్ళ పీడలను తొలగించేవాడా!

హల-కులిశ-అంకుశ-ధ్వజ-శరాసన-శంఖ-రథాంగ-కల్ప-వార్భవ-శుభ-చిహ్న-రాజి-యుతమ్ = = నాగలి, వజ్రం, అంకుశం, జెండా, చాపం, శంఖం, చక్రం,

కల్పవృక్షం, పద్మంవంటి  శుభచిహ్నాలతో ఉన్నదైన,

తవ,పాదయోః,యుగమ్ =  నీ పాదాల జంటను,

మమ, హృది, నిరతం, నిధాయ = నా మనసులో ఎల్లప్పుడూ నిలిపి,

గౌతమ-అంగనామ్, ఇవ = అహల్యను కాచినట్లు,

మామ్, అపి,దురితాత్, పాలయ = నన్ను కూడ పాపం బారినుండి కాపాడు.

33. లోడితవారిరాశిరసి, ప్రోద్ధృత మందరపర్వతోఽసి, శృం-
గాగ్రధృతక్షితిస్త్వమసి, దారితదైత్యశరీరకోఽప్యసి,
భోగిజగన్నివిష్టబలిరప్యసి, ఖణ్డిత రాజకోఽసి, స
త్వం మమ మానసే నివస, దాశరథే! కరుణాపయోనిధే!

**మూలం:**

**జలనిధిలోనఁ దూటి(రి), కులశైలము మీటి, ధరిత్రిఁ గొమ్ముఁనం**
**దలవడ మాటి, రక్కసుని యంగము గీటి, బలీంద్రునిస్ రసా**
**తలమున మాటి, పార్థివకదంబముఁ గూల్చిన మేటి, రామ, నా**
**తలపున నాటి రాఁ గదవె, దాశరథీ...**

టీక:

త్వమ్ = నీవు,

లోడిత-వారి-రాశిః, అసి = సముద్రాన్ని అవలోడించావు(*మత్స్యావతారం*),

ప్రోద్ధృత-మందర-పర్వతః, అసి = మందరం అనే పర్వతాన్ని పైకెత్తి నిలబెట్టావు (*కూర్మావతారం*),

శృంగ-అగ్ర-ధృత-క్షితిః ,అసి =కొమ్ము కొన మీద భూమిని ధరించావు (*వరాహావతారం*),

దారిత-దైత్య-శరీరకః, అపి, అసి = రాక్షసుడి శరీరాన్ని చీల్చివేసావు కూడ

(*నరసింహావతారం*),

భోగి-జగత్-నివిష్ట-బలిః అపి అసి = పాతాళలోకంలో బలిని నిలిపావు కూడ (*వామనావతారం*),

ఖణ్డిత-రాజకః అసి = రాజులను నరకివేసావు (*పరశురామావతారం*),

సః త్వమ్ = ఆ నీవు, మమ మానసే నివస = నా మనసులో ఉండు.

**34. " సమరభయంకరస్య, విపదార్తజనావనశీలినో, ధను-**

**ర్నిగమమహాప్రచండభుజశౌర్యయశఃపరిశోభిన స్తవ,**

**నసన సమో ౽స్తి దేవ" ఇతి దుందుభిఢాంకృతిభి, ర్ధృతధ్వజో,**

**గజమధి ఘోషయామి బహు, దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

భండనభీము డార్తజనబాంధవు డుజ్జ్వలబాణతూణకో

దండకళప్రచండభుజతాండవకీర్తికి రామమూర్తికిన్

రెండవసాటి దైవ మిక లేడనుచున్ గడగట్టి భేరికా

దాండడడాండడాండనినదంబు లజాండము నిండ మత్తవే

దండమునెక్కి చాటెదను దాశరథీ...

టీక:

సమర-భయంకరస్య = యుద్ధంలో భీకరుడవు ( ఐన నీకు) ,

విపత్-ఆర్త-జన-అవనశీలినః = ఆపదలతో బాధపడేవాళ్ళను కాపాడటమే అలవాటుగా ఉన్నవాడవు ( ఐన నీకు) ,

ధనుః-నిగమ-మహా-ప్రచండ-భుజ-శౌర్య-యశః-పరిశోభినః,తవ= ధనుర్వేదంలో ప్రచణ్డమైన బాహుశౌర్యంతో వచ్చిన కీర్తితో వెలిగిపోయేవాడవూ, ఐన,నీకు,

సమః, దేవః, న, న, న, ఇతి = = సమానుడైన దేవుడు, 'లేడు లేడు లేడు' అని,

ధృత-ద్వజః,దుందుభి-ఢాంకృతిభిః = జెండా ఎత్తిపట్టుకొని, ఢంకా మోతలతో,
గజమ్, అధి, ఘోషయామి = ఏనుగుమీదనుండి, చాటుతాను.

35. **కువలయజావిశాలనయనోజ్జ్వలకైరవ పూర్ణచంద్రమః !**

**ధరణిసుతాఘనిష్ఠకుచశైలలగత్సతటిద్ఘనాఘన!**

**అవనితనూభవాభినవయౌవనకాననదంతియూథప!**

**ప్రతన! పదం స్మరామి తవ, దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

అవనిజ కన్నుదోయితొగలందు వెలింగెడు సోమ, జానకీ
కువలయనేత్ర గబ్బిచనుగొండలనుండు ఘనంబ, మైథిలీ
నవనవయౌవనంబను వనంబునకున్ మదదంతి వీవె కా,
తవిలి భజింతు నిన్నెపుడు, దాశరథీ...

టీక:

కువలయజా-విశాల-నయన-ఉజ్జ్వల-కైరవ-పూర్ణ-చంద్రమః= సీతయొక్క పెద్ద పెద్ద కన్నులనే ప్రకాశించే కలువలకు పూర్ణచంద్రుడిలాంటి వాడా!

ధరణిసుతా-ఘనిష్ఠ-కుచ-శైల-లగత్-సతటిత్-ఘనా-ఘన = సీతయొక్క విస్తారమైన వక్షోజాలనే కొండమీద,మెరుపుతోపాటు నిలచిన వర్షాకాలమేఘం లాంటి వాడా!

అవని-తనూభవా-అభినవ-యౌవన-కానన-దంతి-యూథప = సీతయొక్క ఎలప్రాయపు సొంపు అనే అడవి పాలిటి గజేంద్రుడి లాంటి వాడా!

ప్రతన = పురాణపురుషా!

తవ, పదమ్, స్మరామి = నీ పాదాన్ని తలుచుకొంటాను.

36. జ్వరిపరితాపసర్పభయదుర్గ్రహభూతపిశాచడాకినీ-
పరిహరణక్షమం, భవదమోఘపదద్వయవజ్రపంజరం,
అహ మధునా ప్రవిష్ట ఇతి సుస్తిమితో; బిరుదం న విస్మర,
శ్రితజన తారక స్త్వ మితి; దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

ఖరకరవంశజా విను మఖండితభూతపిశాచడాకినీ
జ్వరపరితాపసర్పభయవారకమైన భవత్పదాబ్జవి
స్ఫురదురువజ్రపంజరముఁ జొచ్చితి నీ యెడ దీనమానవో
ద్ధరబిరుదాంక మేమరకు, దాశరథీ...

టీక:

జ్వర-పరితాప-సర్ప-భయ-దుర్గ్రహ-భూత-పిశాచ-ఢాకినీ-పరిహరణ-క్షమమ్= రోగాలు-బాధలు-పాములు-భయాలు- చెడు గ్రహాలు-భూతాలు-పిశాచాలు-డాకినులనే ఆడు పిశాచాలు మొదలైన అన్నిటినీ నివారించగలిగినది ఐన,

భవత్-అమోఘ-పద-ద్వయ-వజ్ర-పంజరమ్ = నీ తిరుగులేని పాదాలనే వజ్రపంజరం లోపలకు,

అధునా, ప్రవిష్టః, ఇతి = ఇప్పటికి ప్రవేశించాను అని,

అహమ్, సుస్తిమితః = నేను చాల స్తిమితంగా ఉన్నాను.

త్వమ్, శ్రిత-జన-తారకః, ఇతి, బిరుదమ్,న, విస్మర = నీవు నిన్నాశ్రయించిన వాళ్ళను తరింపజేసే వాడవు - అనే బిరుదును, మరచిపోవద్దు.

37. నిరత మహం పిబామి భవదుత్తమనామసుధారసం; పిబా-
మ్యలఘుభవత్కథామృత ;మమేయభవత్పదవాః పిబామ్యహం
మమ తు విధేహి సంగ, మనురక్తభవత్స్మరణామృతై ర్జనై-

**ర్న తదితరై రసద్భి రిహ ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

జుర్రెద మీ కథామృతము, జుర్రెద మీ పదకంజతోయమున్

జుర్రెద రామనామమున జొప్పిలుచున్న సుధారసంబు, నే

జుర్రెద జుర్రజుర్రగ, రుచుల్ గను వారి పదంబు గూర్పవే

తర్రులతోడి పొత్తిడక దాశరథీ...

టీక:

**అహమ్, నిరతమ్ = నేను, ఎప్పుడూ,**

**భవత్-ఉత్తమ-నామ-సుధా-రసమ్, పిబామి = నీయొక్క ఉత్తమమైన నామమనే అమృతాన్ని తాగుతాను.**

**అలఘు-భవత్-కథా-అమృతమ్, పిబామి = నీయొక్క గొప్ప కథలు అనే అమృతాన్ని తాగుతాను.**

**అమేయ-భవత్-పద-వాః పిబామి = మితిలేని నీ పాదజలాన్ని తాగుతాను.**

**మమ, తు, ఇహ = నాకు మాత్రం ఈ లోకంలో,**

**అనురక్త-భవత్-స్మరణ-అమృతైః, జనైః,సంగమ్, విధేహి = నీ తలపు అనే అమృతం మీద ఇష్టం ఉన్న వాళ్ళతో, కలయికను కలిగించు.**

**తత్-ఇతరైః అ-సద్భిః న = అలాంటివాళ్ళు కానట్టి చెడ్డవాళ్ళతో వద్దు.**

**38. తారక నామ తే, భయకృదంతకకింకరమానసజ్వరో;**

**దుర్గతతాపిశాచపశుమారణకేలివినోది, సంతతం**

**భక్తగణస్య యోగిజనదుర్లభపుణ్యవికుంఠమందిర-**

**ద్వారకవాటభేది ఖలు! దాశరథే! కరుణాపయోనిధే!**

టీక:

ఘోరకృతాంతవీరభటకోటికి గుండెదిగుల్ దరిద్రతా
కారపిశాచసంహరణకార్యవినోది, వికుంఠమందిర
ద్వారకవాటభేది, నిజదాసజనావళి కెల్లప్రొద్దు నీ
తారకనామ మెన్నుకొన దాశరథీ...

**టీక:**

**తే, తారక-నామ, సంతతమ్ = నీ తారకనామం, ఎల్లప్పుడూ,**

**భయకృత్-అంతక-కింకర-మానస-జ్వరః = భయంకరులైన యమకింకరులకు గుండె గుబులు.**

**దుర్గతతా-పిశాచ-పశుమారణ-కేళి-వినోది = దారిద్ర్యపిశాచాన్ని చిత్రవధ చేయటం అనే ఆటతో వినోదించేది.**

**భక్త-గణస్య = భక్తుల పాలిటికి,**

**యోగి-జన-దుర్లభ-పుణ్య-వికుణ్ఠ-మందిర-ద్వార-కవాట-భేది, ఖలు = యోగులకు కూడ అందరానిదైన వైకుంఠమందిరపు వాకిలిటి తలుపులు తెరచేది గదా!**

**39. న మదధికః ఖలో భవతి సర్వజగత్సు, న వా భవత్సమం**
**భవతి చ దైవతం పతితపాపహరం సదయం మహామతి ;**
**సవినయ మర్థయే దినకరాన్వయ దీపక! శృణ్వేదం, సుధీ-**
**నుత! శరణం త్వమేవ మమ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

విన్నపమాలకింపు రఘువీర నహి ప్రతిలోకమందు నా
కన్న దురాత్ముడుం, బరమకారుణికోత్తమ వేల్పులందు నీ
కన్న మహాత్ముడుం, బతితకల్మషదూరుడు లేడు లేడు (నాకు), వి
ద్వన్నుత నీవె నాకు గతి, దాశరథీ...

టీక:

సర్వ-జగత్సు = లోకాలన్నిటిలోను,

మత్-అధికః ఖలః న భవతి = నన్ను మించిన దుష్టుడు ఉండడు.

పతిత-పాప-హరమ్ = పాపుల పాపాలను హరించేవాడూ,

స-దయమ్,మహామతి = దయగల వాడూ, పెద్దమనసుగలవాడూ,

భవత్-సమమ్, దైవతమ్, చ, నవా, భవతి = నీతో సమానుడూ, ఐన దేవుడు కూడా ఉండనూ ఉండడు.

దినకర-అన్వయ-దీపక = సూర్యవంశాన్ని వెలిగించే వాడా!

సుధీ-నుత = బుద్ధిశాలులు స్తుతించేవాడా!

స-వినయమ్, అర్థయే,ఇదమ్, శృణు = వినయంతో వేడుకొంటున్నాను. దీనిని విను.

మమ, త్వమ్, ఏవ, శరణమ్ = నాకు నీవే దిక్కు.

**40. పాలయితుం జనన్యసి,నివారయితుం దురితాత్ పితాఽసి మే**
**భిషగసి దేహసంగతదశాక్షరుజః సుకరం చికిత్సితుం.**
**గురురసి మోక్షమార్గమపి దర్శయితుం, కృపయాఽఽత్మబోధన**
**శ్రియ మనుగృహ్య; భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

పెంపనుఁ దల్లివై, కలుషబృందసమాగమ మొందకుండ ర
క్షింపనుఁ దండ్రివై, మెయి వసించు దశేంద్రియరోగముల్ నివా
రింపను వెజ్జువై, కృపగురించి పరంబు దిరంబుగాగ స
త్సంపదలియ్య నీవె గతి, దాశరథీ...,

టీక:

పాలయితుమ్, మే, జననీ, అసి = కాపాడటానికి నాకు తల్లివి.

దురితాత్, నివారయితుమ్, పితా, అసి = చెడునుండి వారించటానికి తండ్రివి.
దేహ-సంగత-దశ-అక్ష-రుజః = ఒంట్లో ఉన్న పది ఇంద్రియాలకు (వాక్-పాణి-పాద-పాయు-ఉపస్థ-త్వక్-నేత్ర-ఘ్రాణ-జిహ్వ-కర్ణాలు) వచ్చే రోగాలను, సుకరమ్, చికిత్సితుమ్, భిషక్, అసి = సులభంగా కుదర్చటానికి వైద్యుడవు.
కృపయా,ఆత్మ-బోధన-శ్రియమ్, అనుగృహ్య = దయతో ఆత్మజ్ఞానాన్ని అనుగ్రహించి,
మోక్ష-మార్గమ్, అపి, దర్శయితుమ్, గురుః, అసి = మోక్షమార్గాన్ని కూడ చూపటానికి గురువవు .

41. త్వమసి జగత్పితాఽఖిల చరాచర జీవిగణస్య రక్షకః ,
స్వయముదరే వహన్ కమలజాండతతిం;క్రమతః సుతోస్మి తే;
వద కిము న త్వమర్హసి కృతాగణితాగస మప్యనేన మా-
మవితు? మనంతపాపహర! దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

కుక్షి నజాండపంకు లొనగూర్చి చరాచరజంతుకోటిసం
రక్షణ సేయు తండ్రివి, పరంపర నీ తనయుండనైన నా
పక్షము నీవు గావలదె పాపము లెన్ని యొనర్చినన్, జగ
ద్రక్షక కర్త వీవె కద, దాశరథీ...

టీక:

కమలజ-అణ్డ-తతిమ్, స్వయమ్, ఉదరే, వహన్ = బ్రహ్మాండాలనన్నిటినీ స్వయంగా నీ కడుపులో భరిస్తూ ఉన్నవాడవు, ,
అఖిల-చర-అచర-జీవి-గణస్య, రక్షకః, త్వమ్ = కదిలేవీ కదలనివీ ఐన అన్ని జీవులనూ కాపాడే వాడవు, ఐన నీవు,

జగత్-పితా, అసి = లోకానికే తండ్రివి.

క్రమతః, తే, సుతః ,అస్మి = ఈ వరుసనుబట్టి, నీకు నేను కొడుకునౌతాను.

అనేన = దీనివల్ల,

కృత-అగణిత-ఆగసమ్, అపి, = లెక్కలేనన్ని పాపాలు చేసినవాడనైనా,

మామ్, త్వమ్, అవితుమ్, అర్హసి, కిము, న, వద = నన్ను నువ్వు కాపాడ వలసినవాడవు కాదా చెప్పు!

42. యోగిమనోఽబ్జభక్తినవపుష్పరసగ్రహణోత్కబంభర!
క్ష్మాతనయోపగూహనవినిర్మితపంజర రాజకీర! మాం,
సర్వముముక్షుకాంక్షితవిముక్తినిధాన! భవార్తి పీడితం
త్రాతు ముపైహి భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

గద్దరి యోగిహృత్కమలగంధరసానుభవంబుఁ జెందు పె
న్నిద్దపు గండుఁదేటి, ధరణీసుత కౌగిలి పంజరంబునన్
ముద్దులు గుల్కు రాచిలుక, ముక్తినిధానము, రామ, రాగదే,
తద్దయు నేడు నాకడకు దాశరథీ...

టీక:

యోగి-మనః-అబ్జ-భక్తి-నవ-పుష్పరస-గ్రహణ-ఉత్క-బంభర = యోగుల మనస్సులనే తామరలలోని భక్తి అనే కొత్త మకరందాన్ని అందుకోవటానికి ఉత్కంఠపడే తుమ్మెద లాంటివాడా!

క్ష్మాతనయా-ఉపగూహన-వినిర్మిత-పంజర-రాజకీర = సీత కౌగిలితో చేసిన పంజరంలో రాచిలుక లాంటి వాడా!

సర్వ-ముముక్షు-కాంక్షిత-విముక్తి-నిధాన = ముక్తిని కావాలనుకొనే వాళ్ళందరూ కోరుకొనే మోక్షమనే పెన్నిధిలాంటి వాడా!

భవ-ఆర్తి-పీడితమ్, మామ్, త్రాతుమ్, ఉపైహి = జన్మలనే బాధలతో అల్లాడుతున్న నన్ను కాపాడటానికి చేరువగా రా.

**43. త్వాం మనుజాః కలౌ సమధిగంతు మమీ కిమనర్హతాం గతాః,**
**నా ౽శ్రితవత్సలో భవసి కిం? విపదబ్ధిహృతానుపేక్షసే,**
**వచ్మ్య నరార్హమ, ప్యవనిజాహరణం కిము విస్మృతం? కథం**
**న ప్రతిభాషసే హి మమ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

కలియుగమర్త్యకోటి నినుఁ గన్గొనరాని విధంబొ, భక్తవ
త్సలత వహింపవో, చటులసాంద్రవిపద్దశ వార్ధిఁ గ్రుంగుచోఁ
బిలిచినఁ బల్క వింత మరపే, నరు లిట్లనరాదు గాక, నీ
తలపున లేదె సీత చెర, దాశరథీ...

టీక:

కలౌ, అమీ, మనుజాః, త్వామ్, సమధిగంతుమ్, అనర్హతామ్, గతాః, కిమ్?= కలికాలంలో ఈ మానవులు నిన్ను చేరటానికి అనర్హులుగా ఐనారా ఏమి? ఆశ్రిత-వత్సలః, న, భవసి, కిమ్? = నీవు ఆశ్రితవత్సలుడివి కావా ఏమి? విపత్-అబ్ధి-హృతాన్ ఉపేక్షసే = ఆపత్సముద్రంలో పడ్డవాళ్ళను నీవు పట్టించుకోవటంలేదే! అ-నర-అర్హమ్, అపి, వచ్మి = మానవులు అనగూడనిదైనా నేనంటున్నాను, అవనిజా-హరణమ్ విస్మృతమ్ కిమ్ ? = సీతాపహరణం మరపున పడి పోయిందా ఏమి ?

కథం, హి, మమ, న, ప్రతిభాషసే! = ఎట్లా నాకు మారుపలకకుండా ఉంటున్నావో కదా !

44. శ్రోతుమనిచ్ఛతస్తవ వచో ఽప్యనిశమ్ శ్రుతిబద్ధఘుంటికాఽఽ

రావవినోదినోఽపి, వరదో ఽభవ ఏవ దురాత్మనః పురా;

దాస్యసి కింను, నిత్య భవదాశ్రితభక్తమహాత్మనాం తు! త-

ద్దేహి మమాపి; భద్రగిరి  దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

జనవర మీ కథాళి విన సైపక కర్ణములందు ఘుంటికా

నినదవినోదముల్ సలుపు నీచునకున్ వరమిచ్చినావు, ని

న్ననయము నమ్మి కొల్చిన మహాత్ముల కేమి యొసంగెదో సనం

దననుత మా కోసంగు మయ, దాశరథీ...

టీక:

తవ, వచః, అపి, శ్రోతుమ్, న-ఇచ్ఛతః = నీ ఊసు కూడా వినటానికి ఇష్టపడక (ఇష్టపడని వాడికి),

అనిశమ్, శ్రుతి-బద్ధ-ఘుంటికా-ఆరావ-వినోదినః = ఎప్పుడూ చెవులకు గంటలు గట్టుకొని వాటి శబ్దాలతో వినోదించే (వాడికి),

దురాత్మనః, అపి = దుర్మార్గుడికి *(ఘంటాకర్ణుడికి)* కూడా,

పురా, వరదః, అభవః, ఏవ = పూర్వం వరాలిచ్చిన వాడవే ఐనావు.

నిత్య-భవత్-ఆశ్రిత-భక్త-మహాత్మనామ్, తు = ఎప్పుడూ నిన్నే ఆశ్రయించే మహాభక్తులకు మరి,

కిం, ను, దాస్యసి = ఏమిస్తావో!

మమ, అపి, తత్, దేహి = నాకు కూడ దానినే ఇవ్వు .

45. పాపరణజ్వరాహిభయభూతవిపద్వికలీకృతాత్మనః ,

త్వాం భజతః సతః సపది తారయసి క్షపితాపదాక్రమః ,

**త్వం కిల సన్నిధాయ సహలక్ష్మణ ఉత్తరదక్షిణస్థితః ,**

**కో భవదన్య ఏవమివ? దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

పాపము లొందు వేళ రణపన్నగభూతభయజ్వరాదులం

దాపద నొందు వేళ భరతాగ్రజ మిమ్ము భజించువారికిన్

బ్రాపుగ నీవుఁ దమ్ము డిరు పక్కియలన్ జని తద్విపత్తిసం

తాపము మాన్పి కాతువట దాశరథీ...

**టీక:**

**పాప-రణ-జ్వర-అహి-భయ-భూత-విపత్-వికలీకృత-ఆత్మనః = పాపాలు-యుద్ధాలు-రోగాలు-పాములు-భయాలు-భూతాలు-ఆపదలు వీటివల్ల మనస్సు వికలమై (ఉన్న వాళ్ళను),**

**త్వామ్, భజతః, సతః = నిన్ను సేవించే సజ్జనులను,**

**సహలక్ష్మణః, త్వమ్, సన్నిధాయ, ఉత్తర-దక్షిణ-స్థితః = లక్ష్మణుడితోపాటు నీవు ప్రత్యక్షమై దాపట వలపట ఉండి,**

**క్షపిత-ఆపత్-ఆక్రమః, సపది, తారయసి, కిల = ఆపదల రాకడను అరికట్టి వెంటనే కాపాడుతావట.**

**భవత్-అన్యః,కః, ఏవమ్, ఇవ? = నీవు తప్ప వేరొకరు ఎవరు ఇట్లా *(చేస్తారు)*?**

**46. జన్మసహస్రసంచితమహాఘపయోనిధిదుఃఖతుంగభం-**

**గోగ్రపరంపరాతరణశక్తివిహీనతయాఽహ మాశ్రితః ;**

**త్వత్పదభక్తినావ, మపహాయ భయాని విభో! తితీర్షు ము-**

**త్తారయ మాం, తదర్హ ఇతి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

అగణితజన్మకర్మదురితాంబుధిలో బహుదుఃఖవీచికల్

దెగిపడ నీదలేక, జగతీధవ నీ పదభక్తినావచేఁ

దగిలి తరింపఁ గోరితిఁ బదంపడి నాదు భయంబు మాన్పవే

తగదని చిత్తమం దిడక దాశరథీ...

**టీక:**

**జన్మ-సహస్ర-సంచిత-మహా-అఘ-పయోనిధి-దుఃఖ-తుంగ-భంగ-ఉగ్ర-పరంపరా-తరణ-శక్తి-విహీనతయా = వేవేల జన్మలపాటు పోగుచేసుకొన్న మహాపాపాలనే సముద్రంలో- దుఃఖాలనే ఎత్తైన అలల భయంకరపరంపరలను దాటేటట్లు ఈదే శక్తి లేకపోవటంతో,**

**అహమ్, త్వత్-పద-భక్తి-నావమ్, ఆశ్రితః = నేను నీపాదభక్తి అనే నావను ఆశ్రయించుకొన్నాను.**

**విభో =స్వామీ!,**

**తితీర్షుమ్, మామ్, తత్-అర్హః, ఇతి = (వీటిని) దాటాలనుకొనే నన్ను, అందుకు తగ్గవాడని ఎంచి,**

**భయాని, అపహాయ, ఉత్తారయ = భయాలను పోగొట్టి దాటించు.**

**47. అగణితదుష్కృతేష్వపి మయాఽఽచరితేషు, పవిత్రనామ తే,**
**మమ రసనారసాయన మివాభవ; దేవ మహం జపామి తత్ ;**
**శుక మనుశుశ్రు మైక మవసానకృతా త్కిల 'రామ!మామవే'**
**త్యనువదనా ద్విముక్త ఇతి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

నేనొనరించు పాపము లనేకము లైనను నాదు జిహ్వకున్

బానక మయ్యె మీ పరమపావననామము, తొంటి చిల్క 'రా

మా నను౯ గావు'మన్న తుది మాటకు సద్గతి౯ జెంది౯ గావునన్
దాని ధరింప౯ గోరెదను దాశరథీ…

**టీక:**

**మయా, అగణిత-దుష్కృతేషు, ఆచరితేషు, అపి = నేను లెక్క,లేనన్ని పాపాలను చేసినప్పటికీ,**

**తే, పవిత్ర-నామ = నీ పవిత్రనామం,**

**మమ, రసనా-రసాయనమ్, ఇవ, అభవత్ = నా నాలుకకు తీపి మందులాగా ఐంది.**

**అహమ్, తత్, ఏవమ్, జపామి = నేను దానిని ఇలా జపిస్తూ ఉంటాను.**

**అవసాన-కృతాత్ = చివరలో చేసిన,**

**'రామ, మామ్, అవ. ' ఇతి అనువదనాత్ = ' రామా! నన్ను కాపాడు.' అనే అనుకరణవాక్యం వలన,**

**విముక్తః, కిల, ఇతి, = మోక్షం పొందిందట! అని,**

**ఏకమ్, శుకమ్, అనుశుశ్రుమ = ఒక చిలుకను గురించి విన్నాము.**

**48. పరధన సంగ్రహే చ, పరదారగతౌ చ, పరాన్న భోజనే,**
**కుతుకి మనో, న వేత్తి ఖలు భావివిపత్తి; మిదంతు దుస్తరం;**
**యమభటహేతిఘాత మపవార్య, కథం ఖలు దుర్మనోవశ-**
**స్థిత మనుగృహ్య మా మవసి! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

పరధనముల్ హరించి పరభామల నంటి పరాన్నమబ్బినన్
మురిపము కాని, మీద నగు మోసమెరుంగదు మానసంబు, దు
స్తరమిది కాలకింకరగదాహతి౯ బాల్పడనీక మమ్ము నే

తరి దరిఁ జేర్చి కాచెదవొ, దాశరథీ...

టీక:

మనః = మనస్సు,

పర-ధన-సంగ్రహే, చ = ఇతరుల ధనాన్ని కాజేయటంలోనూ,

పర-దార-గతౌ, చ = ఇతరుల స్త్రీలను పొందటంలోనూ,

పర-అన్న-భోజనే = ఇతరుల తిండిని తినటంలోనూ,

కుతుకి = ఉత్సాహంతో ఉన్నది.

భావి-విపత్తిమ్, న, వేత్తి, ఖలు = రాబోయే ఆపదను తెలియటంలేదు గదా!,

ఇదమ్, తు, దుస్తరమ్ = ఈ మనస్సు మాత్రం దాటరానిది.

దుః-మనః-వశ-స్థితమ్, మామ్, అనుగృహ్య = పాడు మనస్సుకు లోబడి ఉన్న నన్ను దయ జూచి,

యమ-భట-హేతి-ఘాతమ్, అపవార్య = యమభటుల ఆయుధాల దెబ్బను తప్పించి,

కథం, అవసి, ఖలు = ఎలా కాపాడతావో సుమా!

49. అపచరితంమయా పరమభాగవతే; ష్వతి ఘోరకృత్యకా-
ర్యకరవ మన్యదైవభజనైకపరాయణలోకసంగతిం;
న గణయ దుష్కృతాని మమ; మా ఖలు దండయ మాం;భవత్పదా
శ్రిత మవ; సేవకో ఽస్మి తవ; దాశరథే! కరుణాపయోనిధే!

మూలం:

చేసితి ఘోరకృత్యములు చేసితి భాగవతాపచారముల్,
చేసితి నన్యదైవములఁ జేరి భజించిన వారి పొందు నేఁ
జేసిన నేరముల్ దలచి చిక్కులఁ బెట్టకు మయ్య, యయ్య నీ

దాసుడ నయ్య భద్రగిరి దాశరథీ...

**టీక:**

**మయా, పరమ-భాగవతేషు, అపచరితమ్ = నేను మహాభక్తుల పట్ల అపచారాలు చేసాను.**

**అతి-ఘోర-కృత్య-కారీ = ఎంతో దారుణమైనపనులు చేసే నేను,**

**అన్య-దైవ-భజనా-ఏక-పరాయణ-లోక-సంగతిమ్, అకరవమ్ = (నీవుగాక)**

**ఇతరదేవతలను కొలవటంలో మునిగితేలే వాళ్ళతో కలవటం చేసాను.**

**మమ, దుష్కృతాని, న, గణయ = నా పాపాలను లెక్కచేయకు.**

**భవత్-పద-ఆశ్రితమ్, మామ్ = నీ పాదాలను చేరుకొన్నవాణ్ణి నన్ను,**

**మా, దణ్డయ, ఖలు, అవ = శిక్షించకు సుమా!రక్షించు.**

**తవ, సేవకః, అస్మి = నీ సేవకుడను , నేను.**

**50. అన్యధనాంగనాపహరణోత్క మదీయమనో మలిమ్లుచమ్,**
**మంక్షు నిగృహ్య, భక్తిజవివేకగుణై రభితో నిబధ్య చ.**
**త్వత్పదయుగ్మ కల్పతరు మూలతలే సుదృఢం బధాన తం;**
**తేన భయం వ్యపైతి మమ దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

పరుల ధనంబుఁ జూచి పరభామలఁ జూచి హరింపఁ గోరు మ
ద్దురుతరమానసం బనెడు దొంగనుఁ బట్టి నిరూఢదాస్యవి
స్ఫురితవివేకపాశములఁ జుట్టి భవచ్చరణం బనే మరు
త్తరువునఁ గట్టివేయగదె దాశరథీ...

**(అనే=అను. ఈ అనే అన్నది వ్యావహారికరూపం.)**

**అన్య-ధన-అంగనా-అపహరణ-ఉత్క-మదీయ-మనః-మలిమ్లుచమ్ = పరుల సొమ్మునూ స్త్రీలనూ హరించాలని ఉబలాటపడే నా మనస్సనే దొంగను, మంక్షు, నిగృహ్య= వెంటనే పట్టుకొని,**

భక్తిజ-వివేక-గుణైః,అభితః, నిబధ్య, చ = భక్తివలన వచ్చిన వివేకము అనే తాళ్ళతో, అన్నివైపులా బంధించి,

తమ్, త్వత్-పద-యుగ్మ-కల్పతరు-మూల-తలే, సుదృఢమ్, బధాన= వాడిని, నీ పాదాలు- అనే కల్పవృక్షపు మొదటిలో, గట్టిగా కట్టి పడవేయి.

తేన, మమ, భయమ్, వ్యపైతి = దానితో నా భయం తీరిపోతుంది.

**51. నాऽస్మి శివో,భవత్పరమనామజపస్య మహత్త్వ మూహితుం;**
**త్వత్పదధూళిశక్తి మపి వేత్తు మహం న తు గౌతమాంగనా;**
**నాऽస్మి విభీషణోऽపి తవ వేత్తు మచంచల సత్య నిష్ఠతాం;**
**త్వత్స్తవనే ష్వహం క ఇవ ? దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

సలలితరామనామజపసార మెరుంగనుఁ గాశికాపురీ
నిలయుడఁ గాను, మీ చరణనీరజరేణుమహాప్రభావమున్
దెలియ నహల్యఁ గాను, జగతీవర నీదగు సత్యవాక్యమున్
దలపగ రావణాసురుని తమ్ముడఁ గాను, భవద్విలాసముల్
దలచి నుతింప నా తరమె దాశరథీ...

టీక:

భవత్-పరమ-నామ-మహత్త్వమ్, ఊహితుమ్ = నీ ఉత్తమనామపు గొప్పదనాన్ని ఊహించటానికి,

శివః, న, అస్మి, = నేను శివుడను గాను.

త్వత్-పద-ధూళి-శక్తిమ్ అపి వేత్తుమ్ = నీ కాలి దుమ్ము గొప్పదనాన్నైనా తెలుసుకోవటానికి,

న, తు, గౌతమ-అంగనా = అహల్యనూ గాను.

**తవ, అచంచల-సత్య-నిష్ఠతామ్, వేత్తుమ్ = నీ చెదరని సత్యనిష్ఠను గురించి తెలుసుకోవటానికి,**

**విభీషణః, అపి, న, అస్మి = విభీషణుడనైనా గాను.**

**త్వత్-స్తవనేషు, అహమ్, కః, ఇవ = (*నీ పొగడ్తల విషయంలో*) నిన్ను పొగడటానికి నేనెవడనని?**

**52. నూన మనుగ్రహస్య తవ పాతకినామపి పాత్రతా భవేత్;**
**చేతనతాం గతా పథి శిలాపి; రిపో రనుజో ఽభవ త్ప్రభుః ;**
**నీచ జనిశ్చ ముక్తిపద మాప; మహత్త్వమవాప వానరః ;**
**కస్య న తారకో భవసి? దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

పాతకులైన మీ కృపకుఁ బాత్రులు కారె తలంచి చూడఁ జ
ట్రాతికిఁ గల్గెఁ బావన, మరాతికి రాజ్యసుఖంబు గల్గె, దు
ర్జాతికిఁ బుణ్య మబ్బెఁ, గపిజాతి మహత్త్వము నొందెఁ గావునన్
దాతవ యెట్టి వారలకు దాశరథీ...

**టీక:**

**పాతకినామ్, అపి, తవ, అనుగ్రహస్య, పాత్రతా, నూనమ్, భవేత్= పాతకులకు కూడ, నీ దయకు యోగ్యత తప్పక కలుగుతుంది.**

**పథి, శిలా, అపి, చేతనతామ్, గతా= (*నీ దయవలన*) దారిపక్కన రాయి కూడ చైతన్యాన్ని పొందింది (*అహల్య*).**

**రిపోః, అనుజః, ప్రభుః, అభవత్= శత్రువు తమ్ముడు రాజైనాడు (*విభీషణుడు*).**

**నీచ-జనిః, చ, ముక్తి-పదమ్, ఆప= తక్కువ జాతిప్రాణి కూడ ముక్తిని పొందింది (*శబరి*).**

**వానరః, మహత్త్వమ్, అవాప=కోతి గొప్పదనాన్ని పొందింది (*హనుమంతుడు,***

సుగ్రీవుడు).

కస్య తారకః న భవసి = నీవు, ఎవడికి తారకుడవు గావు గనుక? (*అందరినీ కాపాడుతావు అని అర్థం.*)

**53. మమ గణనాతిగా హి దురితావళి రత్ర! యమస్య లేఖకః**
**కిమితి లిఖత్యహో! కిమితి వా యమరాడ్విదధాతి దండనం!**
**యమభట హింసనం చ కథ మస్త్వితి వేద్మి న;తాన్యపాస్య,మా**
**మవసి కథంను! భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

మామకపాతకవ్రజము మాన్ప నగణ్యము, చిత్రగుప్తు లే
మేమని వ్రాతురో, శమను డెమి విధించునొ, కాలకింకర
స్తోమ మొనర్చు టేమొ, విన, జొప్పడ, దింతకు మున్నె దీనచిం
తామణి యెట్లు గాచెదవొ దాశరథీ...

టీక:

అత్ర, మమ, దురిత-ఆవళిః,గణనా-అతిగా, హి = ఇక్కడ నా పాపాల రాశి, లెక్కకందనిది గదా!

యమస్య, లేఖకః, కిమ్, ఇతి, లిఖతి = యముడి లేఖకుడు (చిత్రగుప్తుడు) ఏమని వ్రాస్తాడో!

అహో! = అయ్యో!

యమరాట్, కిమ్, ఇతి, దండనమ్, విదధాతి, వా = యముడు ఏమని శిక్ష నిర్ణయిస్తాడో మరి!

యమ-భట-హింసనమ్, చ, కథమ్, అస్తు, ఇతి, న, వేద్మి = యమభటులు పెట్టే హింస ఎట్లా ఉంటుందో అనేది కూడ, నాకు తెలియదు.

తాని, అపాస్య, మామ్, కథమ్, అవసి, ను = వాటిని తప్పించి నన్నెట్లా

కాపాడతావో మరి!

54. కిము శబరీ తవ ప్రథమబంధు రితి త్వమపాలయో? గుహః
కిము తవ దాసదాస ఇతి దాస్యమదాః ? న వచ శృణోషి మే,
మమ దురితం కియన్ను? కిము నైకతమోఽస్మి తవైవ సేవినా
మహమపి? దాస మేన మవ ; దాశరథే! కరుణాపయోనిధే!

మూలం:

దాసిన చుట్టమా శబరి, దాని దయామతి నేలినావు, నీ
దాసుని దాసుడా గుహుడు తావకదాస్య మొసంగినావు, నేఁ
జేసిన పాపమో, వినుతిఁ జేసినఁ గావవు, కావుమయ్య నీ
దాసులలోన నే నొకడ, దాశరథీ...

టీక:

శబరీ, తవ, ప్రథమ-బంధుః, ఇతి, త్వమ్, అపాలయః, కిం = శబరి నీకు ముఖ్యమైన చుట్టమని నువ్వు కాపాడావా ఏమిటి?

గుహః, తవ, దాస-దాసః, ఇతి, దాస్యం, అదాః, కిమ్ = గుహుడు నీ దాసుడి దాసుడని  నీ దాస్యాన్ని ఇచ్చావా ఏమి?

మే, వచః, న, శృణోషి ! = నా మాటను వినవే నీవు!

మమ, దురితమ్, కియత్, ను! = నా పాపం ఎంతటిదో గదా!

అహమ్, అపి, తవ, సేవినామ్, ఏవ, ఏకతమః, అస్మి, కిము, న = నేను కూడ నీ సేవకులలోనే ఒకానొకడను కానా ఏమి?

ఏనమ్, దాసమ్, అవ = ఈ దాసుడిని కాపాడు.

55. కతి కతి వా పురా విపది మాదృశ దీనజనానపాలయః ?
సదసి హృది స్మృతో ద్రుపదరాట్సుతయా దదిథాక్షయాస్ పటాస్;

**కథ మధునా మదీయ బహురోదన మప్యవకర్ణయస్ , న మా**

**మవసి హి ! కోను హేతు రిహ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

దీక్ష వహించి నా కొలది దీనుల నెందరఁ గాచితో జగ

ద్రక్షక, తొల్లి యా ద్రుపదరాజతనూజ దలంచినంతనే,

యక్షయమైన వల్వలిడి తక్కట, నా మొరఁ జిత్తగించి ప్ర

త్యక్షము గావవేమిటికి, దాశరథీ...

**టీక:**

**పురా, మాదృశ-దీన-జనాన్, కతి, కతి, వా, విపది, అపాలయః = పూర్వం-**

**నాబోటి దీనులను  ఎందరెందరిని ఆపదలో కాపాడావు!**

**ద్రుపద-రాట్-సుతయా, సదసి, హృది, స్మృతః = ద్రౌపది సభలో మనసులో**

**తలచుకొంటే ( ద్రౌపదిచేత తలచబడినవాడవై),**

**అక్షయాన్ పటాన్ దదిథ = తరగని వలువలను ఇచ్చావు .**

**అధునా మదీయ-బహు-రోదనమ్ అపి,అవకర్ణయస్ = ఇప్పుడు నా ఇంత పెద్ద**

**ఏడుపును గూడ పెడచెవిన పెట్టుతూ,**

**మాం,న,అవసి,హి  = నన్ను నీవు కాపాడటం  లేదు గదా!**

**ఇహ, హేతుః, కః, ను  = అయ్యో! ఈ విషయంలో (దీనికి) కారణం ఏమిటో!**

**56. త్వాం సజలాబ్ద నీలతను మీక్షితు మిచ్ఛతి మ, య్యకారణం**

**రామ! నిలీయసే హి! తవ విశ్రుత నామ కథం నిగూహసి?**

**యన్మమ ముక్తిమూల, మఘమూల సముద్ధరణావదారణం,**

**తత్తవ రామనామ ఖలు దాశరథే! కరుణాపయోనిధే!**

**మూలం :**

**నీలఘనాభమూర్తి వగు నిన్నుఁ గనుంగొనఁ గోరి వేడినన్**

**జాలము సేసి డాగెదవు, సంస్తుతి కెక్కిన రామనామ మే**

**మూలను దాచుకో గలవు, ముక్తికిఁ బ్రాపది పాపమూలకు**

**ద్దాలము గాదె మా యెడల, దాశరథీ...**

టీక:

సజల-అబ్ద-నీల-తనుమ్, త్వామ్, ఈక్షితుమ్, మయి, ఇచ్ఛతి = నీటి మేఘం

లాగా నల్లని మేనితో ఉండే నిన్ను చూద్దామని నేను కోరుకొంటూ ఉంటే,

రామ! అ-కారణమ్, నిలీయసే, హి= రామా! నిష్కారణంగా దాగుకొంటున్నావుగా!

తవ విశ్రుత-నామ కథం నిగూహసి ? = నీ కీర్తికెక్కిన పేరును ఎట్లా దాచి

పెట్టుకొంటావు?

యత్, మమ, ముక్తి-మూలమ్ = ఏది నాకు ముక్తికి మూలమో,

అఘ-మూల-సముద్ధరణ-అవదారణమ్ = ఏది పాపాలను వ్రేళ్ళతో సహా

త్రవ్విపారేయటానికి గడ్డపలుగో,

తత్ = అది,

తవ, రామ-నామ, ఖలు = నీ ‘ రామ ’ అనే పేరే కదా!

57. **విస్మర నాశ్రితాన్, శ్రితజనావన! మా చరితం వృథాస్తు తే;**
**వజ్రసమం న తే బిరుద మప్యఫలం మదరక్షణా ద్భవేత్;**
**త్వాం మదఘాబ్ధిసంతరణపోత మవైమి సదా; ౽వ మాం, జగ**
**ద్రక్షణదక్ష! భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!**

**మూలం :**

**వలదు పరాకు, భక్తజనవత్సల!** నీ చరితంబు వమ్ము గా

వలదు, పరాకు, నీ బిరుదు వజ్రమువంటిది కావకూరకే

వలదు, పరాకు, నా దురితవార్ధికిఁ దెప్పవుగా మనంబులోఁ

దలతుమె కా నిరంతరము దాశరథీ...

**టీక:**

**శ్రిత-జన-అవన = నిన్ను ఆశ్రయించిన వాళ్ళను కాపాడేవాడా!**

**ఆశ్రితాన్, న, విస్మర = నిన్ను చేరిన వారిని మరువవద్దు.**

**తే, చరితమ్, వృథా, మా, అస్తు = నీ చరిత్రం నిష్ఫలం కారాదు.**

**వజ్ర-సమం, తే, బిరుదం, అపి = వజ్రం వంటి నీ బిరుదం కూడ,**

**మత్ అరక్షణాత్, అ-ఫలమ్, న, భవేత్ = నన్ను రక్షించకపోవటం వలన వ్యర్థం కారాదు.**

**జగత్-రక్షణ-దక్ష = లోకాలను కాపాడగలవాడా!**

**మత్-అఘు-అబ్ధి-సంతరణ-పోతమ్, సదా, త్వామ్, అవైమి = నా పాపాలనే సముద్రాన్ని దాటటానికి ఓడగా ఎప్పుడూ నిన్నే చేరుతాను.**

**మామ్, అవ = నన్ను కాపాడు.**

**58. అహ మవివేకత శ్చరితవాన్ దురితాని బహూని; సంశ్రిత-**
**స్తవ పద మేవ, 'పాహి పిత' రి;త్యథ నత్వితరాన్ నమామి వా;**
**వినయనత శ్చరామి తవ సేవకసేవకవత్; మమాగసాం**
**పరిహరణం త్వమేవ ఖలు ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

తప్పు లెరుంగలేక దురితంబులు సేసితి నంటి, నీవు మా యప్పవు

గావు మంటి, నిక నన్యులకున్ నుదు రంట నంటి, నీ

కొప్పిదమైన దాసజను లొప్పిన బంటుకు బంటనంటి, నా

తప్పుల కెల్ల నీవె గతి, దాశరథీ...

టీక:

అవివేకతః, అహమ్, బహూని, దురితాని, చరితవాన్ = తప్పొప్పులు తెలియక నేను ఎన్నో పాపాలు చేసాను.

పితః, పాహి, ఇతి, తవ, పదమ్, ఏవ, సంశ్రితః = ' తండ్రీ! కాపాడు ' అని నీ పాదాన్నే శరణు చొచ్చాను.

అథ, ఇతరాన్, తు, న, నమామి, వా = ఇక ఇతరులకైతే నమస్కారమైనా చేయను.

అహమ్, తవ, సేవక-సేవకవత్, వినయ-నతః, చరామి = నేను నీ బంటుకు బంటులాగా వినయంతో ఉంటాను.

మమ, ఆగసామ్, పరిహరణమ్, త్వమ్, ఏవ, ఖలు = నా పాపాలకు పరిహారం నీవే సుమా!

59. 'పాప్యయమి'త్యహం జగతి దూషణవాన్;పతితో మహాన్ ధ్రువం;
పాతకపావనే త్వయి, మ మాన్యజనైః కి మితి శ్రితోస్మి తే!
దేవ! యథా ప్రదిత్ససి తథైవ మమేహ భవేత్ పరత్ర వా;
నామ సదా జపామి తవ, దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

ఇతడు దురాత్ముడంచు జను లెన్నగ నారడిఁ గొంటి, నేనె పో
పతితుడ నంటి, నో పతితపావనమూర్తివి నీవు గల్గ నే
నితరుల వేడనంటి, నిహ మిచ్చిన నిమ్ము పరం బొసంగుమీ,
యతులితరామనామమధురాక్షరపాళి నిరంతరంబు హృ
ద్గతమని నమ్మి కొల్చెదను దాశరథీ...

టీక:

అయమ్, పాపీ, ఇతి, అహమ్, జగతి, దూషణవాన్ = “ వీడు పాపి. ” అని నేను లోకంలో నిందపడి ఉన్నాను.

మహాన్, పతితః, ధ్రువమ్ = చాలా పతితుడను. సందేహం లేదు.

పాతక-పావనే, త్వయి, అన్య-జనైః, మమ, కిమ్, ఇతి = పాపులను పవిత్రులను చేసే నీవు ఉండగా ఇతరులతో నాకేమిటని,

తే, శ్రితః, అస్మి = నీకు శరణాగతుడనైనాను.

దేవ = స్వామీ!

ఇహ, వా, అముత్ర, వా = ఈ లోకంలో కానీ పరజన్మలో కానీ,

మమ, యథా, ప్రదిత్ససి, తథా, ఏవ, భవతు = నాకు ఎట్లా ఇవ్వాలనుకొంటావో అలాగే కానీ కాక.

తవ, నామ, సదా, జపామి = నీ పేరును ఎప్పుడూ జపిస్తూ ఉంటాను.

**60. త్వత్కరుణాసుధారసలవోక్షణ మేవ మమాల ; మస్తు తత్;**
**తేన జయామి పాప తతి; మంతరమిత్రగణం రుణధ్మి చ;**
**కామలతా లునామి; యమకింకర హుంకరణాని ధిక్కరో-**
**మ్యేక మిదం ప్రయచ్ఛ మమ దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

అంచితమైన నీదు కరుణామృతసారము నాదుపైని ప్రో
క్షించినఁ జాలు, దాన నిరసించెద నా దురితంబు లెల్లఁ, దూ
లించెద వరివర్గ, మెడలించెదఁ గోర్కుల, నీదు బంటనై
దంచెదఁ గాలకింకరుల దాశరథీ...

టీక:

త్వత్-కరుణా-సుధా-రస-లవ-ఉక్షణమ్, ఏవ,మమ, అలమ్. = నీ దయ అనే

అమృతం కొంచెం చల్లటమే (*దయాలేశమే*) నాకు చాలు,

తత్, అస్తు, తేన = . = అది కావాలి. దానితో,

పాప-తతిమ్, జయామి = పాపాల గుంపును జయిస్తాను.

అంతః-అమిత్ర-గణమ్, రుణధ్మి, చ= నా లోపలి శత్రువులను అడ్డగిస్తాను కూడ.

(*అంతశ్శత్రువులంటే,అరిషడ్వర్గం* - కామక్రోధలోభమోహమదమాత్సర్యాలు)

కామ-లతాః, లునామి = కోరికలనే తీగలను కోసివేస్తాను.

యమ-కింకర-హుంకరణాని, ధిక్కరోమి = యమభటుల అదలింపులను తిరస్కరిస్తాను.

మమ, ఇదమ్, ఏకమ్, ప్రయచ్ఛ=నాకు ఈ ఒక్కదాన్ని (*దయాలేశాన్ని*) ఇవ్వు.

**61. పాదపయోజధూళి రపి తే, విపినోపలతోఽ_స్సృజత్ సతీం;**
**ఈషదుపాహితస్తు ధను షీషు రభూత్ క్షుభితాబ్ధి సప్తకః ;**
**స్తోతుమనీశ్వరాస్తవ హి ధాతృముఖాశ్చ సురాశ్చరిత్ర; మ-**
**జ్ఞేయ మగణ్య మేవ మమ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

జలనిధు లేడు నొక్క మొగిఁ జక్కికిఁ దెచ్చె శరంబు, రాతి నిం
పలరగఁ జేసె నాతిగఁ బదాంబుజరాగము, నీ చరిత్రమున్
జలజభవాదినిర్జరులు సన్నుతి సేయగలేరు గావునం
దలప నగణ్య మయ్య యది దాశరథీ...

టీక:

తే, పాద-పయోజ-ధూళిః, అపి = నీ పాదపద్మంలోని ధూళి కూడ,

విపిన-ఉపలతః, సతీమ్, అస్సృజత్ = అడవి రాతినుండి అతివను సృష్టించింది.

ధనుషి, ఈషత్, ఉపాహితః, ఇషుః, తు= వింటిమీద కొద్దిగా తొడిగిన బాణమేమో,

క్షుభిత-అబ్ధి-సప్తకః, అభూత్ = ఏడు సముద్రాలనూ కలచివేసింది.

తవ, చరిత్రం, స్తోతుమ్ = నీ చరిత్రను పొగడటానికి,

ధాతృ-ముఖాః, సురాః, చ, న-ఈశ్వరాః, హి = బ్రహ్మాదిదేవతలు సైతం అసమర్థులు గదా!

మమ, అజ్ఞేయమ్, అ-గణ్యమ్, ఏవ = నాకు తెలియజాలనిదీ లెక్కింపరానిదే!

62. కిము దితిజక్షయక్షమ బలోఽస్తి కపి? ర్యది వాఽస్తు;వహ్నిసా

త్కృతనిజ వాలధేశ్చ శుచి రస్య కథం శశిశీతలోఽభవత్?

తవ కరుణా, త్వదీయజనభాగ్య, మథావనిజాసతీగుణః

కథ మితి వేత్త్యజోఽపి నహి, దాశరథే కరుణాపయోనిధే!

మూలం:

కోతికి శక్యమా యసురకోటులఁ గెల్వగఁ, గెల్చెఁబో, నిజం

బాతని మేన శీతకరు డౌట దవానలు డెట్టి వింత? మా

సీత పతివ్రతామహిమ, సేవకు భాగ్యము, మీ కటాక్షమున్,

ధాతకు శక్యమా పొగడ, దాశరథీ...

టీక:

దితిజ-క్షయ-క్షమ-బలః, కపిః, అస్తి, కిమ్? = రాక్షసులను చంపటానికి చాలిన బలమున్న కోతి ఉంటుందా?

యది, అస్తు, వా, = ఒకవేళ ఉండవచ్చు గాక!

వహ్నిసాత్కృత-నిజ-వాలధేః, చ, శుచిః, శశిశీతలః, కథమ్, అభూత్? = కాల్చిన దాని తోకకు అగ్ని, చంద్రుడంత చల్లగా ఎట్ల ఐనాడు?

తవ, కరుణా = నీ దయ,

త్వదీయ-జన-భాగ్యం = నీ వాడైనవాడి భాగ్యము,

అథ, అవనిజా-సతీ-గుణః = ఇక సీత పతివ్రతాగుణం,

కథం, ఇతి, అజః, అపి, వేత్తి, నహి = ఎలా ఉంటాయో అనేది బ్రహ్మ కూడ ఎరుగడు గదా!

63. క్షత్రియజాతి శేఖర! దినేశకులోద్భవభూమిభృద్వర !
స్థాపితవిష్టపత్రయసురాజ్య! సురేశ్వర పూజ్య! మోక్షద!
మద్దురితాని మార్జయ, మదాశ్రయ ! నౌమి భవంత, మాత్మభ-
క్తావన! జానకీరమణ! దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

భూపలలామ, రామ, రఘుపుంగవ, రామ, త్రిలోకరాజ్యసం
స్థాపన, రామ, మోక్షఫలదాయక, రామ, మదీయపాపముల్
బాపఁగదయ్య రామ, నినుఁ బ్రస్తుతి సేసెద నయ్య రామ, సీ
తాపతి రామ, భద్రగిరిదాశరథీ...

టీక:

క్షత్రియ-జాతి-శేఖర = క్షత్రియ వంశానికి తలమానికమైనవాడా!

దిన-ఈశ-కుల-ఉద్భవ-భూమి-భృత్-వర = సూర్యవంశంలో పుట్టిన రాజులలో శ్రేష్ఠుడా!

స్థాపిత-విష్టప-త్రయ-సురాజ్య = మూడు లోకాలలోనూ మంచి రాజ్యాలను స్థాపించినవాడా!

సుర-ఈశ్వర-పూజ్య = ఇంద్రుడిచే పూజించదగ్గవాడా!

మోక్షద = మోక్షాన్ని ఇచ్చేవాడా!

ఆత్మ-భక్త-అవన = నీ భక్తులను కాపాడేవాడా!

జానకీ-రమణ = సీతాపతీ!

మత్-ఆశ్రయ = నాకు ఆశ్రయమైనవాడా!

భవంతమ్, నౌమి = నిన్ను నుతిస్తున్నాను.

మత్-దురితాని, మార్జయ = నా పాపాలను పోగొట్టు.

64. గృహమమృతాబ్ధి , రబ్జనిలయైవ రమా గృహిణీ, సుతోఽ బ్జజ-
స్తవ, వియదాతపత్ర , మినచంద్రమసౌ నయనే, క్షమాఽఽసనమ్,
శయనమహి, ర్గుణో విమలసత్త్వ, మియం తవ విష్ణుతా; కియ-
ద్భోః ! తవ దాసభాగ్య మితి దాశరథే! కరుణాపయోనిధే!

మూలం:

నీ సహజంబు సాత్త్వికము, నీ విడిపట్టు సుధాపయోధింప
ద్మాసను డాత్మజుండు, కమలాలయ నీ ప్రియురాలు, నీకు సిం
హాసన మీ ధరిత్రి, గొడు కాకస, మక్షులు చంద్రభాస్కరుల్,
నీ సుమతల్ప మాదిఫణి, నీ వె సమస్తము, కొల్చినట్టి నీ
దాసుల భాగ్య మెట్టిదయ, దాశరథీ...

టీక:

తవ, గృహమ్, అమృత-అబ్ధిః = నీ ఇల్లు పాల సముద్రం.

అబ్జ-నిలయా, రమా, ఏవ, గృహిణీ = తామరలలో ఉండే లక్ష్మియే నీ ఇల్లాలు.

అబ్జజః, సుతః = బ్రహ్మ నీ కొడుకు.

వియత్, ఆతపత్రం = ఆకాశం గొడుగు.

ఇన-చంద్రమసౌ, నయనే =సూర్యచంద్రులు కళ్ళు .

క్షమా, ఆసనమ్ = భూమి పీఠం.

శయనమ్, అహిః = పడక పాము  (శేషుడు).

గుణః, విమల-సత్త్వం = గుణం స్వచ్ఛమైన సత్త్వం.

తవ, విష్ణుతా, ఇయమ్ = నీ విష్ణుత్వం (వ్యాప్తత్వం)ఇదీ.

తవ, దాస-భాగ్యమ్, ఇతి, కియత్, భోః= నీ దాసుడి భాగ్యం అనేది ఎంతటిదయ్యా!

**65. చిత్రమిదం ! శిలా చరణధూళిహతా యువతిః కిలాభవత్;**
**చిత్రతరం త్విదం! గిరయ ఏవ జలే గురవః ప్లవాః కిల ! ;**
**కిం తు న చిత్ర మేత , దపవర్గ ముపైతి జన స్తవ స్మృతేః ;**
**భూమిసుతామయూరఘన ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

చరణము సోకినట్టి శిల జవ్వనిరూపగు టొక్క వింత, సు
స్థిరముగ నీటిపై గిరులు దేలిన దొక్కటి వింత గాని, మీ
స్మరణఁ దనర్చు మానవులు సద్గతిఁ జెందిన దెంత వింత యీ
ధరను, ధరాత్మజారమణ, దాశరథీ..

**టీక:**

**చరణ-ధూళి-హతా, శిలా, యువతిః, అభవత్, కిల = కాలి దుమ్ము తగిలి, రాయి యువతిగా ఐందట!,**

**ఇదమ్, చిత్రమ్ = ఇది పెద్ద వింత!**

**గురవః, గిరయః, ఏవ, జలే, ప్లవాః, కిల = బరువైన పెద్ద కొండలే నీటిలో తెప్పలైనాయట!**

**ఇదమ్, తు, చిత్రతరమ్ = ఇదైతే ఇంకా పెద్ద వింత!**

**కిం, తు = కాని,**

**భూమిసుతా-మయూర-ఘన = సీత అనే నెమలికి మేఘం లాంటివాడా!**

**ఏతత్, తు, న, చిత్రమ్ = ఇది మాత్రం వింత కాదు. (ఏది? చెప్పబోతున్నాడు)**

**తవ, స్మృతేః, జనః, అపవర్గమ్, ఉపైతి= నిన్ను తలుచుకొనటంవలన, మనుష్యుడు ముక్తిని పొందుతాడు.**

66. త్వాం జననీ, గురుః , జనక , ఆప్తసఖః, పరదైవతం, విప-
త్తారణ ఇత్యుపేత్య మయి తిష్ఠతి; మామకపాతకవ్రజ: ,
మద్ధృదయం వికారయతి సంతతపాపవిచారణై, ర్జగత్-
పావన! పాహి మాం ఝడితి దాశరథే! కరుణాపయోనిధే!

మూలం:

దైవము తల్లి తండ్రి తగు దాత గురుండు సఖుండు నిన్నె కా
భావన సేయుచున్న తరి, పాపము లెల్ల మనోవికారదు
ర్భావితుఁ జేయుచున్నవి,, కృపామతివై ననుఁ గావుమీ జగత్-
పావనమూర్తి భద్రగిరి దాశరథీ...

టీక:

జననీ, గురుః, జనకః, ఆప్త-సఖః, పర-దైవతమ్, విపత్-తారణః, ఇతి = తల్లి, గురువు, తండ్రి, ప్రియమిత్రుడు, పరదేవత- అని,

త్వామ్ ఉపేత్య మయి తిష్ఠతి = నిన్ను చేరుకొని నేనుంటే,

మామక-పాతక-వ్రజః = నా పాపాల రాశి,

సంతత-పాప-విచారణైః = ఎప్పుడూ పాపపుటాలోచలనలతో,

మత్-హృదయమ్ వికారయతి = నా మనసును చెడగొడుతున్నది.

జగత్-పావన = లోకాన్ని పావనం చేసేవాడా!

ఝడితి మామ్ పాలయ = తొందరగా నన్ను కాపాడు.

67. హస్తగతే సురేంద్రసమరాజ్యపదేఽపి న లాలసా క్షయం
యాతి; సుమేరుతుల్యధనమార్జిత మప్యనుయాతి నో లవః;
ముంచతి నైవ పాపమపి పుణ్యమపి స్వకృతం; న మే భవః
స్యా ; దవ మాం స్వదాస మివ; దాశరథే! కరుణాపయోనిధే!

మూలం:

వాసవరాజ్యభోగసుఖవార్ధిని దేలు ప్రభుత్వ మబ్బినా
నాసకు మేర లేదు, కనకాద్రిసమానధనంబుఁ గూర్చినన్
గాసును వెంట రాదు, కని కానక చేసిన పుణ్యపాపముల్
వీసరబోవనీవు, పపదివేలకుఁ జాలు, భవంబునొల్ల, నీ
దాసుని గాగ నేలుకొను, దాశరథీ...

**( అబ్బినాను = అబ్బినను . ఈ అబ్బినాను అనేది వ్యావహారికరూపం.**
**కానక=చూడక. )**

**టీక:**

**సుర-ఇంద్ర-సమ-రాజ్య-పదే, హస్త-గతే, అపి = ఇంద్రుడంతటి  రాజ్యపదవి చేజిక్కినా,**

**లాలసా, క్షయం, న, యాతి = పేరాస  తగ్గదు/ నశించదు.**

**సుమేరు-తుల్య-ధనమ్, ఆర్జితమ్, అపి = మేరువంత సొమ్ము సంపాదించి నప్పటికీ,**

**లవః, అపి, నో, అనుయాతి = రవ్వంత కూడ (చచ్చినప్పుడు) వెంటరాదు.**

**స్వ-కృతమ్, పాపమ్, అపి, పుణ్యమ్, అపి, న, ముంచతి,ఏవ = తాను చేసుకొన్న పాపమైనా పుణ్యమైనా, వదలనే వదలదు.**

**మే, భవః, న, స్యాత్ = నాకు జన్మ లేకుండుగాక!,**

**మామ్, స్వ-దాసమ్, ఇవ, అవ = నన్ను నీ సొంతదాసుడి లాగా రక్షించు.**

**68. సత్యవచ, స్సుధీ, క్షమి, దయాన్విత, ధృష్ట, వదాన్య, శౌర్యవ,**
**చ్ఛుద్ధపతివ్రతా, కువలయామర, గో, శ్రుతిభి, ర్ధృతం జగత్;**
**తత్పరమోపకార మపి నైవ విదంతి జనాః , స్మరంతి నో,**

**హంత! పరోపకార ఇతి, దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

సూరిజనుల్ దయాపరులు సూనృతవాదు లలుబ్ధమానవుల్,
వీరపతివ్రతాంగనలు, విప్రులు, గోవులు, వేదముల్, మహీ
భారముఁ దాల్పగా, జనులు పావనమైన పరోపకారస
త్కారమెరుంగలే రకట, దాశరథీ...      * (స్మరంతి నో హంత పరోపకార ఇతి )

**టీక:**

**సత్యవచః-సుధీ-క్షమి-దయాన్విత-ధృష్ట-వదాన్య-శౌర్యవత్-శుద్ధపతివ్రతా-కువలయామర-గో-శ్రుతిభిః = సత్యం చెప్పేవాళ్ళు, పండితులు, ఓర్పుగల వాళ్ళు, దయగల వాళ్ళు, నేర్పరులు, దాతలు, వీరులు, స్వచ్ఛపతివ్రతలు, బ్రాహ్మణులు, ఆవులు, వేదాలు- వీటివలన,**

**జగత్, ధృతమ్ = లోకం నిలిచి ఉన్నది( = వీటిచేత నిలుపబడి ఉన్నది.).**

**హంత ! = అయ్యో!**

**తత్-పరమ-ఉపకారమ్, అపి, జనాః, న, విదంతి, ఏవ = వాళ్ళు చేసే గొప్ప ఉపకారాన్ని కూడ, ప్రజలు తెలుసుకోవటమే లేదు.**

**తత్-అర్హ-సత్కార-కథామ్ న స్మరంతి చ = వాళ్ళకు తగిన సత్కారాన్ని గురించిన మాటైనా అనుకోవటం లేదు.**

**పరోపకారః ,ఇతి, స్మరంతి, నో = 'పరోపకారం' అని అనుకొనటమూ లేదు.**

## దశావతారీ (దశావతారాలు)

**69. శ్రుత్యపహారకృత్యచణసోమకనామకదైత్య, మంబుధౌ
లీన ముపేత్య , మత్స్యతను రుగ్రగతేన నిహత్య తం, శ్రుతీః ;
ధాతృవశాః పునర్నిహితవాన్, నిగమోద్ధరణక్రియాపటో!**

**మామవ మత్స్యరూపధర! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

వారిచరావతారమున వారిధిలోఁ జొరఁబారి, క్రోధవి
స్తారగుడైన యా నిగమతస్కరవీరనిశాచరేంద్రునిన్
జేరి వధించి వేదముల చిక్కెడలించి, విరించికిన్ మహో
దారత నిచ్చి తీవె కద, దాశరథీ...

**టీక:**

**శ్రుతి-అపహార-కృత్యచణ-సోమక-నామక-దైత్యమ్ = వేదాలను అపహరించి ప్రసిద్ధుడైన సోమకుడనే రాక్షసుడిని,**

**అంబుధౌ, లీనమ్ = సముద్రంలో దాగిన వాడిని,**

**మత్స్య-తనుః, ఉగ్ర-గతేన, ఉపేత్య = చేపరూపంతో  మహావేగంగా చేరి,**

**తమ్, నిహత్య = వాడిని చంపి,**

**శ్రుతీః, పునః, ధాతృ-వశాః, నిహితవాన్ = వేదాలను మళ్ళీ  బ్రహ్మ అధీనంలో ఉంచావు.**

**నిగమ-ఉద్ధరణ-క్రియా-పటో = వేదాలను ఉద్ధరించే పనిలో సమర్థుడైన వాడా!**

**మత్స్య-రూప-ధర = చేప రూపాన్ని దాల్చినవాడా!**

**మాం, అవ = నన్ను కాపాడు.**

**70. దుగ్ధపయోనిధౌ దివిజదానవ సమ్మథితే, ఫణిప్రభౌ**
**మంథగుణే కృతే, మహతి మందర భూభృతి మంథదణ్డకే;**
**త్వం త మధారయః ; కమఠపృష్ఠతలే భయదాంబుఘూర్ణనే ;**
**మా మవ కూర్మరూపధర! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

కరమనురక్తి మందరము గవ్వముగా, నగరాజు ద్రాడుగా
దొరకొని దేవదానవులు దుగ్ధపయోధి మథించుచున్నచో,
ధరణి చలింప లోకనులు దల్లడమందగఁ గూర్మమై ధరా
ధరము ధరించితీవె కద, దాశరథీ...

**టీక:**

**దుగ్ధ-పయః-నిధౌ, దివిజ-దానవ-సమ్మథితే = పాలకడలిని దేవదానవులు చిలుకగా,**

**ఫణి-ప్రభౌ, మంథ-గుణే, కృతే = సర్వరాజైన వాసుకి కవ్వపు తాడుకాగా,**

**మహతి, మందర-భూభృతి, మంథదణ్డకే = అంత గొప్ప మందరపర్వతం కవ్వం కాగా,**

**భయద-అంబు-ఘూర్ణనే = భీకరమైన ఆ నీటి తెరలుడులో,**

**కమఠ-పృష్ఠ-తలే, తమ్, త్వమ్, అధారయః= తాబేలు వీపు మీద దానిని (ఆ *మందరపర్వతాన్ని*) నీవు ధరించావు.**

**కూర్మ-రూప-ధర! మామ్, అవ = తాబేలు రూపమెత్తిన వాడా! నన్ను కాపాడు.**

**71. కటమివ వేష్టితా మవని మేవ హృతాం కనకాక్షరక్షసా**
**జలనిధి గోపితా, మవితు మాదృత యజ్ఞవరాహదేహకః ;**
**హతదితిజో ఽవనిం విపుల శృంగముఖేన యథాస్థితంవ్యధాః;**
**అవ! ఘనఘోణిరూపధర! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

ధారుణిఁ జాపఁ జుట్టిన విధంబునఁ గైకొని హేమనేత్రు డ
వ్వారిధిలోన డాగినను, వాని వధించి వరాహమూర్తివై
ధారుణిఁ దొంటికైవడిని దక్షిణశృంగమునన్ ధరించి వి

స్తార మొనర్చి తీవ కద దాశరథీ...

**టీక:**

**కనకాక్ష-రక్షసా = హిరణ్యాక్షుడనే రాక్షసుడు (రాక్షసునిచేత),**

**కటమ్, ఇవ, వేష్టితామ్, అవనిమ్, ఏవ, హృతామ్, జలనిధి-గోపితామ్= చాపలాగ చుట్టి భూమినే హరించి సముద్రంలో దాచగా (చుట్టబడి దాచబడిన దానిని),**

**అవితుమ్ = కాపాడటానికి,**

**ఆదృత-యజ్ఞవరాహ-దేహకః = యజ్ఞవరాహరూపం ధరించి,**

**హత-దితిజః = రాక్షసుణ్ణి చంపి ( చంపినవాడవై),**

**అవనిమ్ =భూమిని,**

**విపుల-శృంగ-ముఖేన = విశాలమైన కొమ్ముకొన ద్వారా,**

**యథాస్థితమ్, వ్యధాః = మునుపటి లాగానే ఉంచావు.**

**ఘన-ఘోణి-రూప-ధర! అవ = గొప్ప వరాహరూపం ధరించినవడా! కాపాడు.**

**72. ఘట్పడితి ధ్వనిష్వహిత భీకర కేసర దంష్ట్రికానఖైః**
**స్తంభభిదాభవేషు, నరసింహవపుః క్షణతః ప్రభూయ భోః !**
**ఘోరనఖైర్విదార్య దితిజాధిప, మాహిత తత్సుతావనః ;**
**పాహి నృసింహరూపధర! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

పెటపెట నుక్కుగంటమున భీకరదంతనఖాంతరప్రభా
పటలము గప్ప నుప్పతిలి, భండనవీథి నృసింహభీకర
స్ఫుటపటుశక్తి హేమకశిపున్ విదళించి, సురారిపట్టి నం
తటఁ గృపఁ జూచి తీవె కద, దాశరథీ...

**టీక:**

స్తంభ-భిదా-భవేషు, ఫట్-ఫట్, ఇతి, ధ్వనిషు = స్తంభం బద్దలు కావటంవలన పుట్టిన ఫటఫటధ్వనులమధ్య,

క్షణతః = క్షణకాలంలో,

అహిత-భీకర-కేసర-దంష్ట్రికా-నఖైః = శత్రువులకు భయాన్ని కలిగించే జూలు, కోరలు, గోళ్ళతో,

నరసింహ-వపుః, ప్రభూయ = నరసింహదేహంతో పుట్టి,

భోః ! = అయ్యా!

ఘోర-నఖైః, దితిజ-అధిపమ్, విదార్య = దారుణమైన గోళ్ళతో రాక్షసరాజును చీల్చివేసి,

ఆహిత-తత్-సుత-అవనః = అతడి కొడుకుకు రక్షణ కల్పించావు.

నృసింహ-రూప-ధర ! పాహి = నరసింహరూపాన్ని ధరించినవాడా! కాపాడు.

73. ప్రథమపదా భువం, దివమథాన్యపదా, త్రిపదక్రమే హరన్,
బలి మవశం తృతీయపదనిర్వపణే, శిరసి స్పృశన్ పదా,
తమగమయో  రసాతల, మఖణ్డజగత్త్రయ మింద్రగం వ్యధాః  ;
స హి కుహనావటు స్త్వమసి ; దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

పదయుగళంబు భూగగనభాగములన్ వెస నూని, విక్రమా
స్పదమగు నబ్బలీంద్రు నొక పాదమునన్ దలఁ గ్రిందనొత్తి, మే
లొదవ జగత్త్రయంబుఁ బురుహూతున కియ్య వటుండవైన చి
త్పదమలమూర్తి వీవె కద, దాశరథీ...

టీక:

త్రి-పద-క్రమే =(వామనుడిగా) మూడడుగులు నడిచేటప్పుడు,

ప్రథమ-పదా, భువమ్,అథ, అన్య-పదా, దివమ్, హరన్ = మొదటి అడుగుతో

నేలనూ, తరువాత మరొక అడుగుతో ఆకాశాన్నీ ఆక్రమిస్తూ,

తృతీయ-పద-నిర్వపణే, అవశమ్, బలిమ్, శిరసి, పదా, స్పృశన్ = మూడవ

అడుగును దానమీయలేని బలిని- తలమీద పాదంతో తాకుతూ,

తమ్, రసాతలమ్, అగమయః = అతనిని పాతాళానికి పంపావు.

అఖండ-జగత్-త్రయమ్, ఇంద్రగమ్, వ్యధాః = మూడులోకాలనూ సమగ్రంగా

ఇంద్రుడికి చెందేటట్లు చేసావు.

సః కుహనా-వటుః, త్వమ్, అసి = ఆ మాయాబ్రహ్మచారివి నీవే.

**74. సమదనరేంద్రపుత్రకృతపిత్రపచారరు షైక వింశతి-**

**క్రమనిహతక్షితీశకులజక్షతజాంబుకృతే ప్రదే వ్యధాః ;**

**పితృజనతర్పణం ; సకలభూప్రతిపాదనతోషితద్విజః ;**

**స్వయమసి భార్గవః స ఖలు దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

ఇరువదియొక్కమారు ధరణీశుల నెల్ల వధించి తత్కళే

బరరుధిరప్రవాహమునఁ బైతృకతర్పణమొప్పఁ జేసి భూ

సురవరకోటికిన్ ముదము నొప్పడ భార్గవరామమూర్తివై

ధరణి నొసంగితీవ కద, దాశరథీ...

టీక :

స-మద-నర-ఇంద్ర-పుత్ర-కృత-పితృ-అపచార-రుషా = పొగరెక్కిన రాచబిడ్డలు

(నీ) తండ్రికి చేసిన అపచారంవలన వచ్చిన రోషంతో,

ఏకవింశతి-క్రమ-నిహత-క్షితి-ఈశ-కులజ-క్షతజ-అంబు-కృతే, ప్రదే = ఇరవై ఒక్క

సారులు చంపిన క్షత్రియుల రక్తం అనే నీటితో చేసిన మడుగులో,

పితృ-జన-తర్పణం-వ్యధాః = తండ్రికి తర్పణం చేసావు.

సకల-భూ-ప్రతిపాదన-తోషిత-ద్విజః సః భార్గవః స్వయమ్ అసి ఖలు = సమస్త భూమినీ దానం చేసి బ్రాహ్మణులను సంతోషపెట్టిన ఆ భార్గవరాముడవు సాక్షాత్తూ నీవే గదా!

**75. మాణవకోఽపి గాధిజ సవార్థముపేత్య నిహత్య తాటకాం,**
**భర్గధనుర్విభజ్య, కృత భూమిసుతోపయమః , పితుర్గిరా**
**ప్రాప్య వనాని, బాణపవిపాతితరావణకుంభకర్ణభూ-**
**భృద్యుగళ, స్త్వమేవ ఖలు! దాశరథే! కరుణాపయోనిధే!**

దురమునఁ దాటకన్ దునిమి, ధూర్జటి విల్ దునుమాడి, సీతనున్
బరిణయమాడి, తండ్రి పనుపన్ ఘనకాననభూమి కేగి, దు
స్తరపటుచండకాండకులిశాహతి రావణకంభకర్ణభూ
ధరములఁ గూల్చి తీవె కద, దాశరథీ...

టీక:

మాణవకః, అపి, గాధిజ-సవ-అర్థమ్, ఉపేత్య = కుర్రవాడవైనా, విశ్వామిత్రుడి యాగంకోసం వచ్చి,

తాటకామ్, నిహత్య = తాటకను చంపి,

భర్గ-ధనుః, విభజ్య, కృత-భూమిసుతా-ఉపయమః = శివుడి వింటిని విరచి సీతను పెండ్లాడి,

పితుః, గిరా, వనాని, ప్రాప్య = తండ్రి మాట మేరకు అడవులకు పోయి,

బాణ-పవి-పాతిత-రావణ-కుంభకర్ణ-భూభృత్-యుగళః = బాణాలనే వజ్రాయుధంతో రావణకుంభకర్ణులనే రెండు కొండలను కూల్చినవాడవు,

త్వమ్, ఏవ, ఖలు = నీవే కదా!

76. యదుకులవార్ధిచంద్రమస, ముద్ధుర దుర్జనభంజనం, జగ-
ద్భరణ మవాప్య కృష్ణ మనుజాత, మహో! బలరామనామకః ;
భుజభలభాసితో, భయదసీరధరో, వసుదేవరోహిణీ-
సుత ఇతి సత్వమేవ ఖలు! దాశరథే! కరుణాపయోనిధే !

మూలం :

అనుపమయాదవాన్వయసుధాబ్ధిసుధానిధి కృష్ణమూర్తి నీ
కనుజుడుగా జనించి కుజనావళి నెల్ల నడంచి, రోహిణీ
తనయుడనంగ బాహుబలదర్పమునన్ బలరామమూర్తివై
తనరిన వేల్పు వీవె కద, దాశరథీ...

టీక:

యదు-కుల-వార్ధి-చంద్రమసమ్ = యదువంశానికి చంద్రుడిలాంటివాడిని,
ఉద్ధుర-దుర్జన-భంజనమ్ = మిడిసిపడే దుర్మార్గులను చంపేవాడిని,
జగత్-భరణమ్ = లోకాలను భరించేవాడిని ,
కృష్ణమ్, అనుజమ్, అవాప్య = కృష్ణుడిని, తమ్ముడిగా పొంది,
భుజ-బల-భాసితః, భయద-సీర-ధరః = భుజబలంతో వెలుగొందేవాడూ భీకరమైన నాగలిని ధరించేవాడూ,
వసుదేవ-రోహిణీ-సుతః,ఇతి, బలరామ-నామకః = రోహిణీవసుదేవుల కొడుకు అని, బలరాముడనే పేరు ఉన్నవాడూ,
సః, త్వమ్, ఏవ, ఖలు = అతడు, నీవే కదా!

77. సురకులరక్షణాయ త్రిపురాసురసంహరణే పినాకినః ;
శరధనురాదికాని పరికల్ప్య , తతో దివిజప్రశంసితః ;
త్రిపురసురారిదారమతివిభ్రమకృత్, ధృతబుద్ధరూపకః,

**స్వయమసి స త్వమేవ ఖలు దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

సురలు నుతింపగాఁ ద్రిపురసుందరులన్ వరియింప బుద్ధరూ

పరయగఁ దాల్చితీవు, త్రిపురాసురకోటి దహించునప్పుడా

హరునకుఁ దోడుగా వరశరాసనబాణముఖోగ్రసాధనో

త్కరమొనరించి తీవె కద, దాశరథీ...

**టీక:**

**సుర-కుల-రక్షణాయ, త్రిపుర-అసుర-సంహరణే = దేవతలను కాపాడటానికి త్రిపురాసురులను సంహరించటంలో,**

**పినాకినః = శివుడికి,**

**శర-ధనుః-ఆదికాని, పరికల్ప్య = బాణం విల్లు మొదలైనవి సమకూర్చి,**

**తతః దివిజ-ప్రశంసితః = ఆ పైన దేవతలంతా మెచ్చుకొనేటట్లు(దేవతలచే మెచ్చబడినవాడవై),**

**త్రిపుర-సుర-అరి-దార-మతి-విభ్రమ-కృత్ = త్రిపురాలలోని రాక్షసుల భార్యల మనస్సులకు భ్రమ కలిగించే వాడైన,**

**ధృత-బుద్ధ-రూపకః,సః = బుద్ధరూపాన్ని ధరించినవాడైన, అతడు,**

**స్వయమ్, త్వమ్, ఏవ, అసి, ఖలు = సాక్షాత్ నీవే కదా!**

**78. వీక్ష్య జగద్వ్యధర్మ మతిపాపమయం బహుసంకరావిలం,**

**త్రాతు మిహోద్భవిష్యసి మహాసిధరో హయరాజవాహనః ;**

**దుర్జనరాజహృత్, స్సుజనభృత్, చతురంఘ్రికధర్మరక్షణః ,**

**కల్కి రితి త్వమేవ ఖలు! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

సంకరదుర్గమై, దురితసంకులమైన జగంబుఁ జూచి స
ర్వంకషలీల నుత్తమతురంగము నెక్కి ఖరాసిఁ బూని, వీ
రాంకవిలాసమొప్పఁ గలికాకృతి సజ్జనకోటికిన్ నిరా
తంక మొనర్చితీవు కద, దాశరథీ...

**టీక:**

**వి-ధర్మమ్, అతి-పాపమయమ్, బహు-సంకర-ఆవిలమ్, జగత్, వీక్ష్య = ధర్మం నశించి, ఎంతో పాపపంకిలమై, ఎన్నో సంకరాలతో వికలమైన లోకాన్ని చూచి,**

**త్రాతుమ్ = రక్షించటానికి,**

**మహా-అసి-ధరః హయరాజ-వాహనః = గొప్ప కత్తి ఆయుధంగా, గుర్రము వాహనంగా కలిగి ,**

**దుర్జన-రాజ-హృత్, సుజన-భృత్ = దుర్జనులైన రాజులను సంహరించేవాడు- సజ్జనులను చేపట్టే వాడు-**

**చతుః-అంఘ్రిక-ధర్మ-రక్షణః = నాలుగుపాదాల ధర్మాన్ని రక్షించేవాడు ఐ, కల్కిః, ఇతి, ఇహ, త్వమ్, ఏవ, ఉద్భవిష్యసి, ఖలు = కల్కి అనే పేరుతో ఈ లోకంలో నీవే కదా జన్మిస్తావు !**

**79. యావ దిదం మన స్సదసది త్యుభయార్థవివేచనక్షమం ,**
**యావ దిదం తను ర్న బహురోగవికారనిపీడనశ్లథం ,**
**తావ దయం చతుర్థపురుషార్థపరో మనుజో భవే; న్నృణాం**
**మా ఽ స్త్వపరార్థ బుద్ధి రిహ ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

మనమున నూహపోహనలు మర్వకమున్నె, కఫాదిరోగముల్
దనువున నంటి మేని బిగి దప్పకమున్నె, నరుండు మోక్షసా

ధనమొనరింపగావలయుఁ, దత్త్వవిచారము మానియుండుటల్
తనువునకున్ విరోధమిది దాశరథీ...
( ఊహాపోహనలు /ఊహాపోహణలు =మంచి చెడుల తెలివిడి )

**టీక:**

**ఇదమ్, మనః, యావత్ = ఈ మనస్సు , ఎంత కాలం ఐతే**

**సత్, అసత్, ఇతి, ఉభయ-అర్థ-వివేచన-క్షమమ్ = మంచి చెడు అనే రెండు విషయాలను వివేకించి చూడగలిగి ఉంటుందో,**

**ఇదమ్,తనుః, యావత్ = ఈ దేహం, ఎంత కాలం ఐతే**

**బహు-రోగ-వికార-నిపీడన-శ్లథమ్ న = రకరకాల రోగాలవలన మార్పులవలన పీడలు పడి శిథిలం కాక ఉంటుందో,**

**తావత్ = అంత కాలంలోనే,**

**అయం, మనుజః, చతుర్థ-పురుష-అర్థ-పరః, భవేత్ = ఈ మానవుడు, మోక్షం గురించి ఆలోచించేవాడు కావాలి.**

**ఇహ, నృణామ్, అ-పర-అర్థ-బుద్ధిః, మా, అస్తు = ఈ లోకంలో మానవులకు పరచింతనము లేని బుద్ధి ఉండకూడదు.**

**80. మూలపదం ముదః, కలుషమోహమదేభసృణిః , శ్రియాం గృహం,**
**వాంఛితసస్యపూర్ణఫల, ముత్తమసద్గతిమూలకారణమ్ ,**
**శత్రుజయే నయో , విపదనేకపయోనిధితారణే తరిః ,**
**నామ న కింను తే భవతి? దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

ముదమున కాటపట్టు, భవమోహమదద్విరదాంకుశంబు, సం
పదల కొటారు, కోరికల పంట, పరంబున కాది, వైరులన్

అదన జయించు త్రోవ, విపదబ్ధికి నావ గదా సదా భవత్-
సదమలనామసంస్మరణ, దాశరథీ...

**మూలం :**

**ముదః, మూల-పదమ్ = సంతోషానికి మూలస్థానం,**
**కలుష-మోహ-మద-ఇభ-సృణిః = పాపం, మోహం, మదం, అనే ఏనుగుల పాలిటికి అంకుశం,**
**శ్రియామ్, గృహమ్ = సంపదలకు నెలవు,**
**వాంఛిత-సస్య-పూర్ణ-ఫలమ్ = కోరికలనే పైరులయొక్క నిండు పంట,**
**ఉత్తమ-సత్-గతి-మూల-కారణమ్ = మోక్షానికి ప్రధాన కారణం,**
**శత్రు-జయే, నయః = శత్రువులను గెలవటంలో ఉపాయం,**
**విపత్-అనేక-పయః-నిధి-తారణే, తరిః = ఆపదలనే ఎన్నో సముద్రాలను దాటటంలో ఓడ.**
**తే, నామ, కిమ్, ను, న, భవతి! = నీ నామం, ఏది కాకపోతుందని !**

**81. పాపలతా, ప్రభూతభయదుఃఖసుమప్రకరా, న కిం వ్రజేత్**
**పావనరామనామశితఖడ్గహతా  పరిపూర్ణ నష్టతాం?**
**కిం శలభాదికీటతతి రుద్ధతహేతిసమేత వీతిహో-**
**త్రాక్రమణా ఽ క్షతా భవతి? దాశరథే! కరుణాపయోనిధే!**

**మూలం :**

దురితలతానుసారభయదుఃఖకదంబము  రామనామభీ
కరతరహేతిచేఁ దెగి వికావికలై చనకుండనేర్చునే,
దరికొని మండుచుండు శిఖి  దార్కొనినన్ శలభాదికీటకో
త్కరము విలీనమై చనదె దాశరథీ...

టీక:

ప్రభూత-భయ-దుఃఖ-సుమ-ప్రకరా, పాపలతా = చాల భయాలు దుఃఖాలు అనే పువ్వులు గల, పాపం అనే తీగ,

పావన-రామనామ-శిత-ఖడ్గ-హతా = పవిత్రమైన రామనామం అనే వాడి కత్తి దెబ్బ తిని,

పరిపూర్ణ-నష్టతామ్, వ్రజేత్, కిం, న?= పూర్తిగా నశించిపోదా ఏమి? (నశిస్తుంది.)

శలభ-ఆది కీట-తతిః = మిడుతలు మొదలైన కీటకాల గుంపు,

ఉద్ధత-హేతి-సమేత-వీతిహోత్ర-ఆక్రమణ-అక్షతా, భవతి, కిమ్? = ఎగసే మంటలు ఉన్న అగ్ని పైనప్రాకటంవలన దెబ్బ తినకుండా మిగిలి ఉంటుందా ఏమిటి?

( మూలంలో, పాపం అనే తీగ వెంబడి వచ్చిన భయాలు దుఃఖాలు అనే వాటి సమూహం, రామనామం అనే కత్తికి తెగి పడుతుంది అని చెప్పాడు. అనువాదంలో, రూపకాన్ని స్పష్టం చేస్తూ, భయాలు దుఃఖాలు పూవులుగా ఉండే పాపం అనే తీగ, రామనామం అనే కత్తి దెబ్బకు తెగి పోతుందని భావం చెప్పాడు.)

**82. ఉత్తమ ఇంద్రియాణి హరిభక్తిబలేన జయత్యతంద్రితః ;**
**తాని రుణద్ధి కించిదివ యత్నపరో నితరాం తు మధ్యమః ;**
**ఇంద్రియలోలుప స్త్వధమ ఏవ ; తతోఽప్యధమాధమోఽస్మ్యహం;**
**మాం తు కథం ను పాలయసి! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

హరిపదభక్తి నింద్రియజయాన్వితు డుత్తము, డింద్రియంబులన్
మరగక నిల్ప నూదినను మధ్యము, దింద్రియపారవశ్యుడై
పరగినచో నికృష్టుడని పల్కగ, దుర్మతినైన నన్ను నా
దరమున నెట్లు కాచెదవొ దాశరథీ...

**('ఇంద్రియపారవశ్యుడై' అన్నచోట,'ఇంద్రియపరవశుడై' అని ఉంటే మేలు.)**

**టీక:**

**ఉత్తమః = ఉత్తముడైనవాడు,**

**అ-తంద్రితః = భయపడకుండ,**

**హరి-భక్తి-బలేన, ఇంద్రియాణి, జయతి = విష్ణుభక్తి బలంతో ఇంద్రియాలను గెలుస్తాడు.**

**మధ్యమః, తు = మధ్యముడేమో,**

**నితరామ్, యత్న-పరః, తాని, కించిత్, ఇవ, రుణద్ధి = మిక్కిలి ప్రయత్నాలు చేసి, ఆ ఇంద్రియాలను ఏ కొంచెమో నియంత్రిస్తాడు.**

**అధమః, ఏవ, ఇంద్రియ-లోలుపః = అధముడు మాత్రమే ఇంద్రియాలకు లొంగి, వాటి వశంలో ఉంటాడు.**

**అహమ్, తతః, అపి, అధమ-అధమః, అస్మి = నేను అంతకంటె- అధముడికంటె- అధముడను.**

**మామ్ తు  కథం ను పాలయసి = నన్ను మరి ఎట్లా కాపాడతావో గదా!**

**83. ఏణషడంఘ్రిదంతిఝషగూఢపదా బత! నేత్రనాసికా-**
**త్వ గ్రసనాశ్రవోవిషయివంచనయా విపదో వ్రజంత్యమీ ;**
**పంచభి రింద్రియై ర్విషయగామిభి , రంతరరీన్ షడుద్ధతాన్,**
**శాస్తి నరః కథం? త్వమవ దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

వనకరి చిక్కె మైనసకు, వాచవికిన్ జెడిపోయె మీను, తా
వినికికిఁజిక్కెఁ జిల్వ, కనుపేదురు జెందెను లేళ్ళు, తావిలో
మనికి నశించెఁ దేటి, తరమా ఇరుమూటిని గెల్వ నైదు సా

ధనముల, నీవె కావఁ దగు, దాశరథీ...

టీక :

ఏణ-షడంఘ్రి-దంతి-ఝష-గూఢపదాః అమీ = జింక, తుమ్మెద, ఏనుగు, చేప, పాము - ఇవి,

నేత్ర-నాసికా-త్వక్-రసనా-శ్రవః-విషయి-వంచనయా= (వరుసగా) కన్ను, ముక్కు, చర్మం,నాలుక,చెవి - అనే ఇంద్రియాల మోసంవలన,

బత! విపదః, వ్రజంతి = పాపం! ఆపదల పాలౌతున్నాయి.

విషయ-గామిభిః, పంచభిః, ఇంద్రియైః = ఇంద్రియసుఖాల వెంటపడి పోయే (ఈ) ఐదు ఇంద్రియాలతోపాటు ( లేదా, 'ఈ/ఇటువంటి ఐదు ఇంద్రియాలతో' అని కాని), ఉద్ధతాన్, అంతః-అరీన్, షట్, నరః, కథం,శాస్తి= విజృంభించిన అంతశ్శత్రువులను ఆరిటిని,మనిషి ఎట్లా అదుపులో ఉంచగలడు?

త్వమ్ అవ = నీవు కాపాడు.

*( 1. మనిషి అన్న వాడికి, తనకు ఉన్న ఐదు ఇంద్రియాలను గెలవటమే కష్టమై ఉంటే, అంతశ్శత్రువులను ఇంకా ఆరిటిని ఎలా గెలవగలడు? నీవే కాపాడాలి. అని భావం.*

*2. గెలువవలసినదేమో అంతఃశత్రువులను ఆరిటిని. వాటిని గెలువటానికి సాధనాలేమో ఐదే, ఒకటి తక్కువ. ఆ ఐదు కూడ, తమ సుఖాల దారిన పడి తమకు నచ్చినట్లు పోయేవి, అలా పోయి ఎందరనో ఇక్కట్ల పాలు చేసిన చరిత్ర గలవి. ఇలాంటి ఐదిటితో, ఆరిటిని గెలువటం మానవమాత్రులకు సాధ్యం కాదు. నీవే కాపాడాలి అని భావం.)*

**84. దేవ తవార్చనేక్షణ జపేష్టకథాశ్రవణేషు సంతతం**

**సంతు, కరద్వయీ, నయనయుగ్మ, మియం రసనా, శ్రుతీ మమ**

**ఘ్రాణ మపి త్వదర్పిత సుమోత్సుక మస్తు, పరార్థసాధనో-**

**పాయ మముం ప్రదేహి మమ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

కరములు మీకు మ్రొక్కు లిడఁ, గన్నులు మిమ్ముఁనె చూడ, జిహ్వ మీ
స్మరణఁ దనర్ప, వీనులు భవత్కథలన్ వినుచుండ, నాస మీ
యరుతనుఁ బెట్టు పూసరుల కాసఁ గొనన్ బరమార్థసాధనో
త్కరమిది, చేయవే కృపను, దాశరథీ...

**టీక:**

**దేవ = స్వామీ!**

**మమ, కర-ద్వయీ, నయన-యుగ్మమ్, ఇయం, రసనా, శ్రుతీ = నా చేతులు, కళ్ళు, ఈ నాలుక, చెవులు - ఇవి,**

**సంతతమ్ = ఎల్లప్పుడూ,**

**తవ, అర్చన-ఈక్షణ-జప-ఇష్ట-కథా-శ్రవణేషు సంతు = నీ పూజ, దర్శనం, జపం, కథలు వినటం - అనే వాటిలో ఉండాలి.**

**ఘ్రాణమ్, అపి = ముక్కు కూడ,**

**త్వత్-అర్పిత-సుమ-ఉత్సుకమ్, అస్తు = నీకు అర్పించిన పూవులమీద ఆసక్తి కలిగి ఉండాలి.**

**పర-అర్థ-సాధన-ఉపాయమ్, అముమ్, మమ, ప్రదేహి = మోక్షసాధనకు మార్గమైన దీనిని, నాకు ఇవ్వు.**

**85. భక్తియుతః సమర్పయతి య స్తులసీదళ మేకమేవ తే,**
**స ప్రముఖో విభాతి గరుడోరగఖేచరజన్మనా మపి;**
**నిత్యభవత్పదాబ్జభజనైకహృదః కిముతా? ఽస్య ముక్తి రే-**
**వామలకం కరస్థ మివ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

చిరతరభక్తి నొక్క తులసీదళ మర్పణ సేయువాడు ఖే

చరగరుడోరగప్రముఖసంఘములో వెలుగన్, సదా భవత్-

స్ఫురదరవిందపాదములఁ బూజ లొనర్చినవారి కెల్లఁ ద

త్పర మరచేతి ధాత్రి గద, దాశరథీ...

**టీక:**

**భక్తి-యుతః, యః, ఏకమ్, ఏవ, తులసీ-దళమ్, తే, సమర్పయతి,సః = భక్తి గలవాడు  ఎవడైతే ఒకే ఒక్క తులసీదళాన్ని నీకు అర్పిస్తాడో, వాడు, గరుడ-ఉరగ-ఖేచర-జన్మనామ్, అపి, ప్రముఖః, విభాతి = గరుడోరగసుర జాతులలో ప్రధానుడై వెలుగొందుతాడు.**

**నిత్య-భవత్-పద-అబ్జ-భజనా-ఏక-హృదః, కిముత = ఎప్పుడూ నీ పాదపద్మాలను సేవించటం లోనే మనస్సును ఉంచినవాడికి- ఇక చెప్పేదేముంది ?**

**అస్య, ముక్తిః, ఏవ, కరస్థమ్, ఆమలకం, ఇవ = వాడికి మోక్షమే చేతిలోని ఉసిరిక కాయ వంటిది.**

*(చేతిలో ఉన్న ఉసిరిక కాయతో సమానం అంటే స్వాధీనంలో ఉన్నది. మనకు బాగా స్వాధీనమై ఉన్నదానిని కరతలామలకం అని, కరబదరం అని, పోల్చి చెపుతారు. ఆమలకం= ఉసిరిక , బదరం = రేగు.).*

**86. సకలజగత్ప్రకాశభవదంఘ్రియుగే సతతం తు చింతితే,**
**త్వదితరదైవతాల్పఫలదాయిమహత్త్వరుచో  భవంతి న ;**
**ఉదయతి భాస్కరే, న శశివహ్నిరుచ స్తు విభాంతి పూర్వవత్;**
**సురరిపుగర్వనిర్దళన! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

భానుడు తూర్పునందుఁ గనుపట్టినఁ బావకచంద్రతేజముల్
హీనతఁ జెందినట్లు, జగదేకవిరాజితమైన నీ పద
ధ్యానము సేయుచున్నఁ, బరదైవమరీచు లడంగకుండునే,
దానవగర్వనిర్దళన, దాశరథీ...

**టీక:**

**సకల-జగత్-ప్రకాశ-భవత్-అంఘ్రి-యుగే, సతతమ్, చింతితే, తు = అన్ని లోకాలకూ వెలుగైన నీ పాదాలను ఎప్పుడూ తలచుకొంటూ ఉంటే గనుక, త్వత్-ఇతర-దైవత-అల్ప-ఫల-దాయి-మహత్వ-రుచః, భవంతి, న = నీవు తప్ప మిగిలిన దేవతల, కొద్దిపాటి ఫలితాన్ని ఇచ్చే మహత్త్వాలు అనే వెలుగులు, నిలువవు.**

**సుర-రిపు-గర్వ-నిర్దళన = రాక్షసుల గర్వాన్ని నాశనం చేసే వాడా!**

**భాస్కరే, ఉదయతి = సూర్యుడు ఉదయిస్తుంటే,**

**శశి-వహ్ని- రుచః, తు, పూర్వవత్, న, విభాంతి = చంద్రుడి కాంతి, అగ్ని వెలుగు, అంతకు మునుపటిలాగా మెరవవు.**

87. **దేవ భవన్మహత్త్వరసపూర్ణకథామృతవారిధిం పరి-**
**త్యజ్య, జనో నిమజ్జతి సమస్తమహీతలతీర్థవారిషు;**
**కేవలకాయకష్ట మిద , ముద్ధతదోషసముద్భవం, మనః-**
**పంక మతః కథం త్యజతి? దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

నీ మహనియతత్త్వరసనిర్ణయబోధకథామృతాబ్ధిలోఁ
దా మునుఁ గ్రుంకులాడక, వృథాతనుకష్టముఁ జెంది మానవుం
డీ మహిలోకతీర్థముల నెల్ల మునింగిన, దుర్వికారహృత్-

తామసపంకముల్ విడునె, దాశరథీ...

టీక:

దేవ = స్వామీ!

జనః = మనుష్యుడు,

భవత్-మహత్త్వ-రస-పూర్ణ-కథా-అమృత-వారిధిమ్, పరిత్యజ్య = నీ గొప్పదనం అనే రుచితో నిండిన, నీ కథలు అనే అమృతసముద్రాన్ని వదలిపెట్టి,

సమస్త-మహీ-తల-తీర్థ-వారిషు, నిమజ్జతి = భూమి అంతటా ఉన్న తీర్థాలలోని నీటిలో మునుగుతాడు.

ఇదమ్, కేవల-కాయకష్టమ్ = ఇది (*అన్ని తీర్థాలలో మునగటం*) వట్టి శరీరాయాసమే.

అతః = దీని వలన,

ఉద్ధత-దోష-సముద్భవమ్, మనః-పంకమ్, కథమ్, త్యజతి = పెచ్చు మీరిన పాపాలవలన కలిగిన మనోమాలిన్యం ఎలా వదలుతుంది?

**88. మన్మనసి స్థితం, త్రికరణాచరణోద్భవ కిల్బిషం, భవ-**
**ద్భక్తిమహాగ్నిహేతిచయదాహత ఏవ హి మాం విముంచతి!**
**అగ్నిపుటై ర్వినా న హి వినశ్యతి హాటకలగ్నకల్మషం !**
**హాటకకుణ్డలాభరణ! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

కాంచనవస్తుసంకలితకల్మష మగ్నిపుటంబు బెట్టి వా
రించిన రీతి, నాత్మ నిగిడించిన దుష్కరదుర్మలత్రయం
బంచితయోగభక్తిదహనార్చిఁ దగుల్పక పాయునే కనత్-
కాంచనకుండలాభరణ, దాశరథీ...

**టీక:**

**త్రి-కరణ-ఆచరణ-ఉద్భవ-కిల్బిషమ్ = (మనో-వాక్-కాయాలు అనే )మూడు కరణాల పనులవలన  కలిగిన పాపము/దోషము,**

**మత్-మనసి స్థితమ్ = నా మనసులో ఉన్నది,**

**భవత్-భక్తి-మహా-అగ్ని-హేతి-చయ-దాహతః, ఏవ, హి, మామ్, విముంచతి = నీ పట్ల భక్తి అనే మహాగ్నియొక్క మంటలలో కాలటంతోనే కదా నన్ను వదలేది!**

**హాటక-కుణ్డల-ఆభరణ = బంగరు కుండలాలు అలంకారంగా ఉన్నవాడా!**

**హాటక-లగ్న-కల్మషమ్, అగ్ని-పుటైః, వినా, వినశ్యతి, న,హి= బంగారంలో కలిసిన మలినం, అగ్నిలో పుటపాకాలతో తప్ప పోదు గదా!**

**89. తవ గృహిణీ ప్రయచ్ఛతి కటాక్షబలేన సమస్త సంపదః;**

**తవ తనయో జగత్సృజనకార్యపటు , ర్జనజీవనప్రదః ;**

**జగ దనఘా పునాతి తనయా ఽపి; కథం సకలేప్సితాగమో**

**న భవతి సేవనేన తవ? దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

నీ సతి పెక్కు కల్మిలిడ నేర్పరి, లోక మకల్మషంబుగా

నీ సుత సేయుఁ బావనము, నిర్మితికార్యధురీణదక్షుడై

నీ సుతుడిచ్చు నాయువును, నిన్ను భజించినఁ గల్గకుండునే

దాసుల కీప్సితార్థములు, దాశరథీ...

**టీక:**

**తవ, గృహిణీ, కటాక్ష-బలేన, సమస్త-సంపదః, ప్రయచ్ఛతి= నీ ఇల్లాలు, తన కడగంటి చూపుల బలంతో అన్ని సంపదలనూ ఇస్తుంది.**

**తవ, తనయః, జగత్-సృజన-కార్య-పటుః, జన-జీవన-ప్రదః= నీ కొడుకు, లోకాన్ని సృష్టించే పనిలో దిట్ట,  జనులకు బ్రదుకులను ఇస్తాడు.**

**తవ, తనయా, అపి, అనఘా, జగత్, పునాతి = నీ కూతురు కూడ, నిష్కల్మష. లోకాన్ని పావనం చేస్తుంది.**

**తవ, సేవనేన, సకల-ఈప్సిత-ఆగమః, కథం, న, భవతి = నీ సేవవలన, కోరికలు అన్నీ సిద్ధించటం జరగకుండ ఎట్లా ఉంటుంది?**

**90. పద్మదళాంబుబిందురివ; పంకమృదంతరసన్నకద్రువత్**
**సంసృతివర్తనోऽపి హృదసక్త, మలిప్తమివాచరన్ బుధః**
**సంతతపారలౌకిక విచారయుతో, ధృత సత్క్రియాదర-**
**స్తేన పరాం గతిం వ్రజతి ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

వారిజపత్రమందిడిన వారివిధంబున, వర్తనీయమం
దారయ రొంపిలోనఁ దనువంటని కుమ్మరి పుర్వు రీతి సం
సారమునన్ మెలంగుచు, విచారగుడై, పరమొందుఁ గాదె, స
త్కారమెరింగి మానవుడు, దాశరథీ...

**టీక :**

**సంసృతి-వర్తనః, అపి, బుధః = సంసారంలో చరిస్తున్నప్పటికీ, పండితుడైనవాడు,**
**పద్మ-దళ-అంబు-బిందుః, ఇవ = తామర ఆకు మీది నీటిబొట్టులాగా,**
**పంక-మృత్-అంతర-సన్నకద్రువత్ = బురదమట్టిలో కుమ్మరిపురుగులాగా,**
**హృత్, అ-సక్తమ్, అ-లిప్తమ్, ఇవ, ఆచరన్= మనసును ఏదీ తగులుకోనట్లు, ఏదీ అంటుకోనట్లు, ప్రవర్తిస్తూ,**
**సంతత-పారలౌకిక-విచార-యుతః, ధృత-సత్-క్రియా-ఆదరః = ఎప్పుడూ పరలోకపు చింత చేస్తూ, మంచిపనుల మీద ఆసక్తి చూపుతూ,**
**తేన, పరామ్, గతిమ్, వ్రజతి = తద్ద్వారా ఉత్తమగతిని పొందుతాడు.**

**91. కా జననీ, క్వ సా? క ఇవ వా జనకః ,క్వ స? కాసతీ, క్వ సా ?**
**కే తనయాః , క్వ తే? భవతి, నశ్యతి, కర్మఫలం భునక్తి చ ,**
**జీవ్యయ మేక ఏవ ; నతు కోऽప్యనుగో ; న భవోऽస్తు మే ; న మాం**
**భ్రామయ భో! భ్రమేషు తవ ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

ఎక్కడి తల్లి దండ్రి, సుతులెక్కడివారు, కళత్రబాంధవం
బెక్కడ, జీవు డెట్టి తను వెత్తినఁ బుట్టుచు బోవుచున్నవా
డొక్కడె, పాపపుణ్యఫల మొందిన నొక్కడె, కానరాడు వే
రొక్కడు వెంటనంటి, భవ మొల్లనయా, కృపఁ జూడుమయ్య, నీ
తక్కరి మాయలం దిడక, దాశరథీ...

**టీక:**

**జననీ, కా, సా, క్వ = తల్లి ఎవరు ? ఆమె ఎక్కడ?,**
**జనకః, కః, ఇవ? సః, క్వః = తండ్రి ఎవరని? అతడెక్కడ?**
**సతీ, కా, సా, క్వ = భార్య ఎవరు ? ఆమె ఎక్కడ?,**
**తనయాః, కే, తే, క్వ = కొడుకులెవరు ? వాళ్ళెక్కడ?**
**అయం, జీవీ, ఏకః, ఏవ, భవతి, నశ్యతి, కర్మ-ఫలం, భునక్తి, చ = ఈ జీవి ఒంటరిగానే పుట్టుతాడు, ఒంటరిగానే పోతాడు, ఒంటరిగానే తన కర్మ ఫలాన్ని అనుభవిస్తాడు.**
**అనుగః, తు, కః, అపి, న = వెంటవచ్చేవాడు- అంటూ ఎవడూ ఉండడు.**
**మే, భవః, న, అస్తు = నాకు జన్మ ఉండగూడదు (*లేకపోవుగాక!*). భో! తవ, భ్రమేషు, మాం, న, భ్రామయ = అయ్యా! నీ ఈ మాయలలో నన్ను తిప్పకు.**

**92. వీక్ష్య జరాం ప్రియే వపుషి, వీక్ష్య పుర స్స్వవయోజనాన్ గతాన్,**

**ఆయుషి నిత్యసంశయిని, వీక్ష్య తడిత్సమతా మపి శ్రియామ్,**

**వీక్ష్య విభుత్వ మస్థిర మపీహ, న మోహ గుణాన్ లునాతి యః**

**కా గతి రస్య ? భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

దొరసిన కాయముల్ ముదిమి దోచినఁ జూచి , ప్రభుత్వముల్ సిరుల్

మెరపులు గాగఁ జూచి , మరి మేదినిలోఁ దమ తోడి వారు ముం

దరుగగఁ జూచి చూచి, తెగు నాయుపెరుంగక, మోహపాశముల్

దరుగని వారి కేమి గతి దాశరథీ...

**టీక:**

**ఆయుషి, నిత్య-సంశయిని = జీవితకాలం ఎప్పుడూ అనిశ్చితమై ఉండగా,**

**ప్రియే, వపుషి, జరామ్, వీక్ష్య = (తనకు) ఇష్టమైన దేహంలో ముదిమిని చూచి,**

**సవయః-జనాన్, పురః, గతాన్, వీక్ష్య = తన యీడువాళ్ళు తనకంటె ముందు పోగా చూచి,**

**శ్రియామ్, తడిత్-సమతామ్, అపి, వీక్ష్య = సంపదలు మెరుపులలాంటివని కూడ చూచి ( సంపదలయొక్క మెరపుసాటిచొప్పును చూచి కూడ) ,**

**ఇహ, విభుత్వమ్, అస్థిరమ్, అపి, వీక్ష్య = ఇక్కడి అధికారం (గొప్పదనం) చంచలమని కూడ చూసి,**

**యః, మోహ-గుణాన్, న, లునాతి = ఎవడు మోహమనే తాళ్ళను కోసివేసుకోడో,**

**అస్య, గతిః, కా ? = వాడి గతి ఏమిటి?**

**93. శ్రీవివశః ప్రమాద్య తవ నామ్ని, జరావికలో ఉధన స్స్మరన్,**

**"పుణ్యమనార్జితం బత మయే" త్యనుతప్యతి చేత్తు, కింతతః ?**

**వ్యర్థ మిదం హి, కూపఖననోద్యమవత్ తృషితే చ, సత్వరం,**

**బర్హిషి గేహదాహిని చ, దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

సిరిగలనాడు మైమరచి, చిక్కిననాడు దలంచి, పుణ్యముల్

పొరిఁబొరి సేయనైతి నని పొక్కినఁ గల్గునె, గాలిచిచ్చు పైఁ

గెరలిన వేళఁ, దప్పిగొని కీడ్పడు వేళ, జలంబుఁ గోరి త

త్తరమునఁ ద్రవ్వినన్ గలదె, దాశరథీ...

**టీక:**

**శ్రీ-వివశః, తవ, నామ్ని, ప్రమాద్య = సంపదలతో మైమరచి, నీ నామస్మరణవిషయంలో ఏమరుపడి,**

**జరా-వికలః, అ-ధనః, స్మరన్ = ముదిమితో వికలుడై- నిర్ధనుడై (అప్పుడు) గుర్తు తెచ్చుకొంటూ,**

**బత! మయా, పుణ్యం, న-ఆర్జితమ్, ఇతి, అనుతప్యతి, చేత్, తు, తతః, కిమ్? = "అయ్యో! నేను పుణ్యం చేసుకోలేదు!" అని పశ్చాత్తాపపడితే మాత్రం, దానివలన వచ్చేది ఏమిటి?,**

**తృషితే, చ = దప్పిక ఐనప్పుడును,**

**బర్హిషి, గేహ-దాహిని, చ = మంట ఇంటిని కాలుస్తున్నప్పుడును,**

**సత్వరమ్, కూప-ఖనన-ఉద్యమవత్ = తొందరగా బావి తవ్వాలని ప్రయత్నించినట్లు,**

**ఇదమ్, వ్యర్థమ్, హి = ఇది (పశ్చాత్తాపం) నిష్ప్రయోజనం గదా!**

**94. జీవనకాంక్షయా సరసి శుష్కజలే తలకర్దమే స్థితో**

**జీవనలాభవాన్ భవతి మీనగణ స్స్వమయాంతరే యథా,**

**క్లేశసుఖావశః పరసుఖాశయవా న్చ సుధీ స్తథా, సదా-**

**ధ్యాతభవత్పద స్తరతి ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

జీవన మింకఁ బంకమునఁ జిక్కిన మీను చలింప కెంతయున్
దావున నిల్చి, జీవనమె తద్దయుఁ గోరు విధంబు చొప్పడన్,
దావలమైన దాని గురి తప్పనివాడు దరించువాడయా
తావకభక్తియోగమున, దాశరథీ...

**టీక:**

**శుష్క-జలే, సరసి = నీళ్ళు ఎండిపోయిన కొలనిలో,**

**జీవన-కాంక్షయా, తల-కర్దమే, స్థితః, మీన-గణః =నీటిని కోరుతూ, అడుగున బురదలో నిలిచి ఉన్న చేపల గుంపు,**

**సమయ-అంతరే, జీవన-లాభవాన్, యథా, భవతి = కొంతకాలం తర్వాత నీటిని ఎలాగైతే పొందుతుందో,**

**తథా = అలాగే,**

**సుధీః = జ్ఞాని,**

**క్లేశ-సుఖ-అవశః, పరసుఖ-ఆశయవాన్, చ = కష్టాలకూ సుఖాలకూ లోబడని వాడు, పరసుఖం(మోక్షం) మీది కోరికతో ఉన్న వాడునూ, ఐ,**

**సదా-ధ్యాత-భవత్-పదః, తరతి = ఎప్పుడూ నీ పాదాలు తలచుకొని తరిస్తాడు.**

**95. జీవతి దర్దురోఽపి సమమేవ సరస్సలిలేంబుజేన, కిం-**

**త్వేష న వేత్తి; వేత్తి మధులిట్ వికచాబ్జమరందసౌరభమ్ ;**

**వేత్తి న ముష్కరః , సరస ఏవ మనః సరసస్య వేత్తి; తత్-**

**సజ్జన సంగతిం కలయ ; దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

సరసుని మానసంబు సరసజ్ఞ డెరుంగును, ముష్కరాధముం
డెరిగి గ్రహించువాడె, కొల నేకనివాసము గాగ దర్దురం
బరయగ నేర్చు నెట్లు వికచాబ్జమరందరసైకసౌరభో
త్కరము మిళింద మొందు క్రియ,దాశరథీ...
( సరసజ్ఞుడు' అన్నచోటకూడ, 'సరసుడు' అంటే మెరుగు. లేదా,
'సరసులనుగురించి తెలిసినవాడు' అని అర్థం చెప్పుకోవాలి.)

టీక:

దర్దురః, అపి, అంబుజేన, సమమ్, ఏవ, సరః-సలిలే, జీవతి= కప్పకూడ,
పద్మంతోపాటు కొలని నీటిలోనే బ్రదుకుతుంది.
కింతు, వికచ-అబ్జ-మరంద-సౌరభమ్, ఏషః, న, వేత్తి = కాని, వికసించిన
పద్మంలోని మకరందపు సుగంధాన్ని ఇది (కప్ప) తెలుసుకోలేదు.
మధులిట్, వేత్తి = (ఆ తేనెను) తుమ్మెద తెలుసుకొంటుంది.
సరసస్య, మనః, సరసః, ఏవ, వేత్తి. ముష్కరః, న, వేత్తి = సరసుడి హృదయాన్ని
సరసుడే గుర్తించగలడు. మొరటువాడు గుర్తించడు.
తత్, సత్-జన-సంగతిమ్, కలయ = అందువలన, (నాకు) మంచివాళ్ళతో
సహవాసం కలిగించు.

96. శ్లాఘ్యుతమ స్సుతః స పితృపుణ్యఫలం వర మేక ఏవ, యో
యాచతి నాఽఽత్మనే,హరతి యాచకదైన్య, మముక్తసత్యవాక్,
సర్వసమః ప్రశాంతమతి, రాశ్రితభృత్, సమరానివర్తనః ,
కిం బహుభిః ఖలై స్తు, వద ! దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

నోచిన తల్లిదండ్రికిఁ దనూభవు డొక్కడె చాలు, మేటి, చే
చాచని వాడు, వేరొకడు చాచిన లేదన కిచ్చువాడు, నో
రాచి నిజంబ కాని పలు కాడని వాడు, రణంబులోన మేన్
దాచనివాడు, భద్రగిరి దాశరథీ...

**టీక:**

**యః= ఎవడైతే,**

**ఆత్మనే, న, యాచతి = తన (స్వార్థం)కొరకు ఎవరినీ అడుగనివాడో,**

**యాచక-దైన్యమ్, హరతి = తనను అడిగినవాళ్ళ దైన్యాన్ని తీర్చేవాడో ,**

**అ-ముక్త-సత్య-వాక్ = సత్యభాషణాన్ని వదలనివాడో,**

**సర్వ-సమః = అందరి పట్ల సమంగా ఉండేవాడో,**

**ప్రశాంత-మతిః = ప్రశాంతమైన మనసుతో ఉండేవాడో,**

**ఆశ్రిత-భృత్ = తనను చేరినవాళ్ళను చేరదీసేవాడో,**

**సమర-అ-నివర్తనః = యుద్ధంలో వెనుదిరగనివాడో,**

**పితృ-పుణ్య-ఫలమ్,సః,సుతః= తల్లిదండ్రుల పుణ్యాలకు ఫలితమైన,(అటువంటి) ఆ కొడుకు,**

**ఏక ఏవ శ్లాఘ్యతమః = ఒకే ఒక్కడు (ఐనా), ఎంతో మెచ్చదగినవాడు.**

**బహుభిః ఖలైః తు కిమ్ వద = దుష్టులైన పెక్కురు కొడుకులతో ఏమిటి? చెప్పు.**

**97. శ్రీధర! జానకీరమణ! చిన్మయరూప! ధరేశ! రామ! నా-**
**రాయణ! పాహి మా మితి నిరంతర మాతురవత్ స్మరామ్యహం .**
**తావకమేవ నామ హృది; మా మవ, పాతకపుంజభంజనే-**
**నాశ్రితభక్తసత్ఫలద! దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

శ్రీయుత, జానకీరమణ, చిన్మయరూప, రమేశ, రామ, నా
రాయణ, పాహి పాహి యని ప్రస్తుతి జేసితి నా మనంబునన్,
బాయక కిల్బిషవ్రజవిపాటన మందగఁ జేసి సత్కళా
దాయిఫలంబు నా కిడవె, దాశరథీ...

టీక:

శ్రీధర! జానకీ-రమణ! చిత్-మయ-రూప! ధరా-ఈశ! రామ! నారాయణ!= 'శ్రీధరా!
సీతాపతీ! జ్ఞానమయరూపా! భూమీపతీ! రామా!...'

మామ్, పాహి, ఇతి = 'నన్ను కాపాడు." అని,

ఆతురవత్, నిరంతరమ్ = అల్లాడేవాడిలాగ, విడువకుండ,

అహమ్, తావకమ్, నామ, ఏవ, హృది, స్మరామి = నేను నీ పేరునే మనసులో
తలుచుకొంటూ ఉన్నాను.

ఆశ్రిత-భక్త-సత్-ఫల-ద = నిన్ను ఆశ్రయించిన భక్తులకు సత్ఫలితాన్ని
ఇచ్చేవాడా!

పాతక-పుంజ-భంజనేన. మామ్. అవ = పాపాల రాశులను నాశనం చేయటం
ద్వారా, నన్ను కాపాడు.

98. సా శబరీ కియత్ప్రబలపుణ్యవతీ ను! గృహీతవాన్ తదు-
చ్ఛిష్ట ఫలాని! జాతి రఫలైవ, మతి ర్ది శుచి ర్గరీయసీ ;
కా ను దయా తవ! త్వదసమానకరాంగుళిలాంఛనేన, చి-
క్రోడ మధా హి ధన్యమిహ దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

ఎంతటి పుణ్యమో శబరి యెంగిలిఁ గొంటివి వింతగాదె, నీ
మంతన మెట్టిదో యుడుత మైని కరాగ్రనఖాంకురంబులన్

సంతసమందఁ జేసితివి, సత్కులజన్మము లేమి లెక్క, వే
దాంతము గాదె నీ మహిమ, దాశరథీ...

టీక:

సా, శబరీ, కియత్-ప్రబల-పుణ్యవతీ, ను! = ఆ శబరి ఎంత గొప్ప పుణ్యం చేసుకొన్నదో కదా!

తత్-ఉచ్ఛిష్ట-ఫలాని, గృహీతవాన్ = ఆమె ఎంగిలి చేసిన పండ్లను తిన్నావు.

జాతిః, అ-ఫలా, ఏవ. శుచిః, మతిః, హి, గరీయసీ = జాతి నిష్ఫలమే. శుద్ధమైన మనసే దానిని  మించినది.

త్వత్-అసమాన-కర-అంగుళి-లాంఛనేన = నీ సాటిలేని చేతి వేలి గుర్తుతో, చిక్రోడమ్,అపి, ఇహ, ధన్యమ్, అధాః, హి=  ఉడుతను కూడ లోకంలో ధన్యం చేసావు గదా!

తవ, దయా, కా, ను = నీ దయ ఏమిటో కాని, మరి !

99. పూజ్యతమ స్స యస్తు ధృతసత్యవచః , స తు వీర ఉచ్యతే
యో న రణాద్బిభేతి; స తు దానివరో ఽర్థిషు యో న శంకతే;
పాపనివారణాయ భవ సంతరణాయ చ యస్తు సేవతే
త్వాం, స్తిమిత స్స ఏవ ఖలు! దాశరథే! కరుణాపయోనిధే!

మూలం :

టొంకనివాఁడె యోగ్యుఁ, డరిబృందము లెత్తిన చోటఁ జివ్వకున్
జంకనివాఁడె జోదు, రభసంబున నర్థి కరంబు సాచినన్
గొంకని వాఁడె దాత, మిముఁ గొల్చి భజించిన వాఁడె పో నిరా
తంకమనస్కుఁ డెన్నఁగను, దాశరథీ...

టీక:

యః, తు, ధృత-సత్య-వచః, సః, పూజ్యతమః = ఎవడు సత్యవాక్కును పాటించాడో వాడే పూజ్యులలోని కెల్ల పూజ్యుడు.

యః, రణాత్, న, బిభేతి, స, తు, వీరః, ఉచ్యతే = ఎవడు యుద్ధానికి వెరవడో వాడు మాత్రం వీరుడని పేరుపడుతాడు.

యః, అర్థిషు, న, శంకతే, స, తు, దాని-వరః = ఎవడు యాచకులవిషయంలో సందేహించడో వాడే మెరుగైన దాత.

పాప-నివారణాయ, భవ-సంతరణాయ, చ = పాపాలను పోగొట్టుకోవటానికీ, జన్మను తరించటానికీ,

యః, తు, త్వాం, సేవతే, సః, ఏవ, స్తిమితః, ఖలు = ఎవడైతే నిన్ను సేవిస్తాడో వాడే నిశ్చింతుడు గదా!

100. **కీట మళిర్నిగృహ్య,సహఝాంకరణై ర్భ్రమణైః సదాకృతై-**
**స్తం భ్రమరీకరోతి కిల! శక్యమిదం యది కీటకే ఽల్పకే;**
**పాపభయక్షయశ్చ, భవదైక్య మపి త్వయి భక్తితో నృణాం;**
**కిం ను విచిత్రమత్ర ఖలు దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

భ్రమరము కీటకంబుఁ గొని పాల్పడి ఝాంకరణోపకారి యై
భ్రమరముగా నొనర్చు నని పల్కుటఁ జేసి భవాది దుఃఖసం
తమస మెడల్చి భక్తిసహితంబుగ జీవుని విశ్వరూపత
త్వమున ధరించుటే మరుదు, దాశరథీ...

టీక:

అళిః, కీటం, నిగృహ్య = తుమ్మెద, కీటకాన్ని కట్టడి చేసి,

సహ-ఝాంకరణైః, సదాకృతైః, భ్రమణైః = ఝుంకారాలతో నిరంతరం (*ఆ కీటకం*

**చుట్టూ) చేసిన భ్రమణాలతో,**

**తమ్, భ్రమరీకరోతి, కిల = దానిని (*ఆ కీటకాన్ని*) తుమ్మెదగా మార్చుతుందట !**

**అల్పకే, కీటకే, ఇదమ్, శక్యమ్, యది = అల్పమైన కీటకం విషయంలో ఇది సాధ్యమైతే గనక,**

**త్వయి, భక్తితః, నృణామ్, పాప-భయ-క్షయః, చ, భవత్-ఐక్యమ్, అపి, శక్యమ్=నీ మీది భక్తివలన మానవులకు పాపాలూ భయాలూ నశించటమూ, నీలో ఐక్యం కావటమూ, జరుగుతుంది (*శక్యం*).**

**అత్ర, విచిత్రమ్, కిం, ను, ఖలు = ఇందులో వింత అంటూ ఏముందని ?**

101. **తరుకుసుమాత్ఫలం భవతి, తత్సుమమేవతవార్చనే ఒర్పితం**
**తవచరణం యది స్పృశతి, చిత్ర మహో ! పరిణమ్య సేవినాం,**
**భటపటహేమసామజహయాలయ ధాన్యధనాకృతి ; స్వయం**
**ఖలు విరజాం చ తారయతి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం:

తరువులు పూచి కాయలగు, తత్కుసుమంబులు పూజగా భవ-
చ్చరణము సోకి దాసులకు సారములౌ ధనధాన్యరాశులై
కరిభటఘోటకాంబరనికాయములై విరజానదీసము
త్తరణ మొనర్చు౯, జిత్రమిది, దాశరథీ...

**టీక:**

**తరు-కుసుమాత్, ఫలం భవతి = చెట్టుకు ఉన్న పూవువలన పండు వస్తుంది.**

**తత్, సుమమ్, ఏవ, అర్చనే, తవ, అర్పితం, తవ, చరణం, స్పృశతి, యది = ఆ పూవే- పూజలో నీకు అర్పించబడి నీ పాదాన్ని తాకితే గనుక,**

**అహో చిత్రమ్ = అబ్బా! ఏం వింత!**

**సేవినామ్, భట-పట-హేమ-సామజ-హయ-ఆలయ-ధాన్య-ధన-ఆకృతి,పరిణమ్య=**

భక్తులకు సేవకులు,వస్త్రాలు,బంగారం,ఏనుగులు,గుర్రాలు,ఇళ్ళు,ధాన్యాలు,ధనం - వీటి రూపంగా పరిణమించి,

స్వయమ్, విరజామ్, చ, తారయతి, ఖలు = (ఆ పూవు) తానే విరజా నదిని కూడ దాటిస్తుంది (*వైకుంఠానికి చేరుస్తుంది*) సుమా!

**102. సంశ్రిత భట్టరార్య గురు పాదయుగో, విహితోర్ధ్వపుండ్రకః ,**
**తారకరామనామమనురాజజపీ, జిత కాలకింకరః ;**
**త్వత్పదయుగ్మసంనిహితధీ ర్విధుతాఖిలపాపపుంజకో,**
**ధన్యభవోఽస్మి, భద్రగిరి దాశరథే! కరుణాపయోనిధే!**

మూలం :

పట్టితి భట్టరార్యగురుపాదము లిమ్మెయి నూర్ధ్వపుండ్రముల్
బెట్టితి, మంత్రరాజ మొడిఁ బెట్టితి, నయ్యమకింకరాళికిన్
గట్టితి బొమ్మ, మీ చరణకంజములందుఁ దలంపుఁ బెట్టి పో
దట్టితిఁ బాపపుంజముల, దాశరథీ...

టీక:

సంశ్రిత-భట్టర-ఆర్య-గురు-పాద-యుగః,విహిత-ఊర్ధ్వ-పుండ్రకః= భట్టరయ్య గురువు గారి పాదాలను చేరిన వాడనై, ఊర్ధ్వపుండ్రాలు పెట్టాను.

తారక-రామ-నామ-మను-రాజ-జపీ, జిత-కాల-కింకరః= తరింపజేసే రామనామ మనే మంత్రరాజాన్ని జపించే వాడనై , యమకింకరులను గెలిచిన వాడనైనాను.

త్వత్-పద-యుగ్మ-సంనిహిత-ధీః = నీ పాదాల మీద మనసు పెట్టినవాడనై,

విధుత-అఖిల-పాప-పుంజకః = అన్ని పాపాల రాశులను ఎగుర గొట్టిన వాడనైనాను. *కనుకనే*

ధన్య-భవః, అస్మి = జన్మ ధన్యమైన వాడను.

103. అల్లయ లింగ మంత్రి తనయోఽత్రిజ గోత్రభవోఽస్మి భూసురః ,
కంచెరలాన్వయః , ప్రథమ శాఖికులో, భవదంకితా మిమాం,
గోపకవిః కృతిం రచితవాన్, శత పద్యయుతాం కవిస్తుతాం
సంతతసేవకోఽస్మి తవ; దాశరథే! కరుణాపయోనిధే!

మూలం : అల్లన లింగమంత్రిసుతు డత్రిజగోత్రజు డాదిశాఖ కం
చెర్లకులోద్భవుండనఁ బ్రసిద్ధుడనై భవదంకితంబుగా
నెల్ల కవుల్ నుతింప రచియించితి గోపకవీంద్రుడన్, జగ-
ద్వల్లభ నీకు దాసుడను, దాశరథీ...

*(ఇక్కడ, అల్లనలింగమంత్రి అని ఉన్న దానిని, 'అల్లన్న కొడుకు లింగయ్య' అని నేను అన్వయించుకొన్నాను. కాకుంటే, పాదాదిలో వ్యర్థంగా 'అల్లన' అని -అదీ ప్రాసలో సర్ది మరీ- వేయడు గదా అని భావించాను. ఒకవేళ,గోపన్న తాత పేరు అల్లన్న కాకపోతే, దీనిని ' లింగననామ మంత్రి తనయః ' అని మార్చాలి. )*

టీక:

అల్లయ-లింగమంత్రి-తనయః,అత్రిజ-గోత్ర-భవః,ప్రథమశాఖికులః,భూసురః=అల్లన కొడుకు లింగయ్యకు కొడుకును,ఆత్రేయగోత్రం వాడను,ప్రథమశాఖ బ్రాహ్మణుడను కంచెరల-అన్వయః,గోప-కవిః,అస్మి= కంచెర్ల వంశం వాడను, నేను, గోపన్న అనే పేరు గల కవిని.

శత-పద్య-యుతామ్, కవి-స్తుతామ్, ఇమామ్, కృతిమ్ = నూరు పద్యాలు గలది, కవులు మెచ్చినది, ఐన ఈ కావ్యాన్ని,

భవత్-అంకితామ్ రచితవాన్ = నీకు అంకితమైన దానిని, రచించాను.

కరుణా-పయః-నిధే, దాశరథే! తవ, సంతత-సేవకః, అస్మి = దయాసముద్రుడా! దాశరథీ! = నీకు నిత్యసేవకుడను.

-* * * * *-

## ఉపసంహారః

కంచెర్ల గోపకవిరాస, స రామదాస

నామ్నా శ్రుతో ; లలితహృద్యపదాంధ్రపద్యైః,

రామాంకితం శతక మేక మసౌ చకార.

గీర్వాణవాగ్భి రితి తస్య మమానువాదః

కంచెర్ల-గోప-కవిః, ఆస = కంచెర్ల గోపకవి అని ఉండేవాడు.

సః, రామదాస-నామ్నా, శ్రుతః = ఆయన రామదాసు అనే పేరితో ప్రసిద్ధుడు.

అసౌ = ఈ రామదాస కవి,

లలిత-హృద్య-పద-ఆంధ్ర-పద్యైః, రామ-అంకితమ్, శతకమ్,ఏకమ్, చకార= మృదు మనోహరపదాలు ఉన్న తెలుగుపద్యాలతో శ్రీరాముడికి అంకితంగా ఒక శతకానిని రచించాడు.

తస్య, గీర్వాణ-వాగ్భిః, ఇతి, మమ, అనువాదః = ఆ శతకానికి సంస్కృతభాషలో ఈ విధంగా నా అనువాదం (చేసాను).

బాణేందుఖదృశి హూణే,

శాకే ఽబ్దే శైలవహ్నిరత్నేందౌ

మన్మథనామ్ని సమాప్తం ,

కావ్యమిదం జ్యేష్ఠశుక్ల సప్తమ్యామ్

బాణ(5)- ఇందు(1|)-ఖ(0)- దృశి(2), హూణే, అబ్దే = 2015 హూణ సంవత్సరంలో,

శైల(7)- వహ్ని(3)- రత్న(9)- ఇందౌ(1), శాకే, అబ్దే = 1937 శాలివాహన శక సంవత్సరంలో,

మన్మథ-నామ్ని, అబ్దే = మన్మథనామసంవత్సరంలో,

జ్యైష్ఠ-శుక్ల-సప్తమ్యామ్ = జ్యేష్ఠమాసపు శుక్లపక్షపు సప్తమినాడు,
ఇదమ్, కావ్యమ్, సమాప్తమ్ = ఈ కావ్యం పూర్తి ఐంది.

**జోగాంబా జననీ మమ, ప్రియ సుత స్తస్యా ద్వితీయోఽస్మ్యహం,**
**హూణాబ్దే యుగచంద్రనాకనయనే సా కార్తికే స్వర్గతా.**
**తత్స్మృత్యర్థ మియం కృతి ర్విరచితా లఘ్వ్య , ద్వితీయా మయా**
**సౌజన్యేన,వినూత్నయత్న ఇతి వా,కుర్యా ద్బుధోఽస్మిన్ రతిమ్.**

జోగాంబా, మమ, జననీ = జోగాంబ నా తల్లి.
అహమ్, తస్యాః, ప్రియ, సుతః, ద్వితీయః,అస్మి=నేను ఆమెకు రెండవ కొడుకును.
హూణ-అబ్దే, యుగ(4)-చంద్ర(1)-నాక(0)-నయనే(2), కార్తికే, సా, స్వర్గతా= ఆంగ్ల సంవత్సరం 2014 లో కార్తికమాసంలో ఆమె మరణించింది.
తత్-స్మృతి-అర్థమ్, మయా, విరచితా, ద్వితీయా,లఘ్వ్య, కృతిః, ఇయమ్= ఆమె జ్ఞాపకార్థం నేను రచించిన రెండవ చిన్న కృతి, ఇది. (మొదటిది *శ్రీకాళహస్తీశ్వర శతకం*).
సౌజన్యేన, వా, వినూత్న-యత్నః,ఇతి, వా= మంచితనంతో గాని, క్రొత్త ప్రయత్నం అని కాని, (*సంస్కృతంలో ఉత్పలమాల చంపకమాలల వాడుక అరుదు. తెలుగు శతకాన్ని సంస్కృతంలోనికి అనువదించటం కూడ అరుదు.*అందుకే వినూత్నం.)
బుధః, అస్మిన్, రతిమ్, కుర్యాత్ = పండితుడు దీనిమీద ఆసక్తి చూపాలి (కృతి గొప్పదని కాదు).

**ఆంధ్రః కుత్ససగోత్రో**
**జోగాంబాసుబ్బరాయయోః పుత్రః.**
**నందవరవిప్రవంశ్యో**
**మార్కణ్డేయప్రసాదనామా ఽహమ్.**

అహమ్ ఆంధ్రః = నేను ఆంధ్రుడను /తెలుగు వాడను.

కుత్ససగోత్రః =కుత్సగోత్రం వాడను.

జోగాంబా-సుబ్బరాయయోః పుత్రః = జోగాంబ, సుబ్బారావుల కొడుకును.

నందవర-విప్ర-వంశ్యః = నందవరశాఖ బ్రాహ్మణుడను.

మార్కణ్డేయప్రసాదనామా = మార్కండేయప్రసాద్ అనే పేరు గలవాడను.

**వచః పుష్పయుక్తా, సువృత్తైక సూత్రా**

**నిరర్థేన దత్తా మయా స్తోత్రమాలా .**

**ప్రభో! హేమమాలా మహార్ఘా మనోజ్ఞా,**

**మహారాష్ట్రకాంతార్పితేవా ఽస్త్వియం తే .**

ప్రభో! = స్వామీ!,

వచః-పుష్ప-యుక్తా = పదాలు అనే పూవులతో ఉన్నదీ,

సు-వృత్త-ఏక-సూత్రా = మంచి వృత్తాలే దారంగా ఉన్నదీ,

నిః-అర్థేన, మయా, దత్తా = నిర్ధనుడనైన నేను ఇచ్చినదీ,

ఇయమ్, స్తోత్ర-మాలా = ఈ స్తోత్రం అనే దండ,

తే = నీకు,

మహా-అర్ఘా, మనోజ్ఞా, మహా-రాష్ట్ర-కాంత-అర్పితా = చాల వెలగలదీ,

మనోహరమైనదీ,పెద్ద దేశపు రాజు ఇచ్చినదీ ఐన,

హేమమాలా, ఇవ = బంగారు దండ లాగా,

అస్తు = ఉండనీ (*దానితో సమానంగా ఉండుగాక!* ).

**మార్కణ్డేయ ప్రసాద్ –** **బాపట్ల,**

**శా.శ. 1937. మన్మథ జ్యేష్ఠ శుక్ల సప్తమ్యామ్, 25. 05. 2015.**

**-ఇతి శ్రీః-**